మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, ఆదివారం 12-07-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 264 పేజీలు : 8 వెల : 1 రూపాయి

'ధన్వంతరి రథ్' అమలు చేయాలి

కరోనా వైరస్ కట్టడి, సన్నద్ధతపై ప్రధాని సమీక్ష

దిల్లీ: కొవిడ్-19 కట్టడి, సన్నద్ధతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం సమీక్షించారు. కరోనా వైరస్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మహమ్మారిని సమర్థంగా కట్టడి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర, స్థానిక అధికారులను ప్రశంసించారు. అహ్మదాబాద్‌లో విజయవంతమైన 'ధన్వంతరి రథ్' కార్యక్రమాన్ని అంతటా అమలు చేస్తే బాగుంటుందని సూచించారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో కరోనా వైరస్ మహమ్మారి పరిస్థితిపై మోదీ సమీక్షించారు. రాష్ట్రాల సన్నద్ధత ఎలా ఉందో తెలుసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత పరిశుభ్రత, సాంఘిక ప్రవర్తన బాగుండాలని సూచించారు. 'కొవిడ్‌పై అవగాహనను విస్తృతం చేయాలి. ఎవరికీ వైరస్ సంక్రమించకుండా కఠిన చర్యలు కొనసాగించాలి. ఈ విషయంలో నిర్లక్ష్యానికి అస్సలు తావులేదు' అని ఆయన అన్నారు. దిల్లీలో మహమ్మారిని సమర్థంగా కట్టడి చేసిన కేంద్ర, రాష్ట్ర, స్థానిక వర్గాలను ప్రధాని ప్రశంసించారు. ఎన్‌సీఆర్ ప్రాంతమంతా ఇదే విధానం అమలు చేయాలని సూచించారు.

అహ్మదాబాద్‌లో ఇంటి వద్దనే బాధితులను పర్యవేక్షించడం, వైద్యం అందించే 'ధన్వంతరి రథ్' గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇతర ప్రాంతాల్లోనూ దీనిని అమలు చేయాలన్నారు. అత్యధిక పాజిటివ్ రేటు నమోదవుతున్న రాష్ట్రాలపై జాతీయ స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణకు మోదీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వైద్యారోగ్య శాఖామంత్రి హర్షవర్ధన్, నీతి ఆయోగ్ సభ్యులు, కేబినెట్ కార్యదర్శి సహా ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కరోనా పరీక్షలు చేయడం మరింత సులభతరం

ఏపీ ప్రజలకు అలర్ట్.. కరోనా పరీక్ష కోసం ఈ లింక్ ఓపెన్ చేస్తే చాలు.. అధికారులు మిమ్మల్ని సంప్రదిస్తారు

అమరావతి: ఏపీలో కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది. కరోనా పరీక్షలు నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే దేశంలోనే ముందు వరుసలో ఉంది. కరోనా వైద్యానికి సంబంధించి కూడా ఫిక్స్‌డ్ ధరలను నిర్ధారించింది. అలాగే కరోనా వైద్యం అందించే ఆస్పత్రులను పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి రాజమౌళిని సైతం నియమించింది. అలాగే రాష్ట్రంలో కరోనా పరీక్షలు చేయడంలో ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కరోనా పరీక్షలు చేయడాన్ని మరింత సులభతరం చేసింది. ఎవరైనా కరోనా పరీక్ష చేయించుకోవాలనుకుంటే ఇంట్లోనే కూర్చొని అధికారులకు తెలియజేయవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం ఓ వెబ్‌సైట్‌ను రూపొందించింది. దీనికి సంబంధించి ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ ద్వివేది శనివారం ఓ ట్వీట్ చేశారు.

"ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైనా కరోనా టెస్టు చేయించుకోవాలి అనుకుంటే.. (https://covid-andhrapradesh.vera-healthcare.com/person/register) ఈ లింక్ ఓపెన్ చేసి మీ వివరాలు నమోదు చేసుకోండి.. సంబంధిత అధికారులు మిమ్మల్ని సంప్రదిస్తారు." అని గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు. ఈ లింక్ ఓపెన్ చేసి సంబంధిత వ్యక్తి ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఏ అనారోగ్యం ఉంది, చిరునామా వంటి ప్రాథమిక సమాచారం నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం సంబంధిత అధికారి సదరు వ్యక్తికి ఫోన్ చేసి కరోనా పరీక్షలు నిర్వహించనున్నారు.

ఏపీలో మరో 1775 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 1,775 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇతర రాష్ట్రాలకు నుంచి వచ్చిన 34 మందికి, విదేశాల నుంచి వచ్చిన వారిలో నలుగురికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ బులిటిన్ విడుదల చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 14393 మంది కరోనా నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు. గడిచిన 24 గంటల్లో కర్నూలులో నలుగురు, గుంటూరులో ముగ్గురు, విజయనగరం ముగ్గురు, కృష్ణాలో ఇద్దరు, నెల్లూరులో ఇద్దరు.. అనంతపురం,కడప,విశాఖపట్నంలో ఒక్కరు చొప్పున మొత్తం 17 మంది కరోనా వైరస్ బారినపడి మరణించారు.

ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 309 మంది మృతిచెందారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కరోనా కేసుల సంఖ్య 27,235కు చేరుకుంది. రాష్ట్రంలో మొత్తం 12,533 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఏపీలో ఇప్పటివరకు 11,36,255 కరోనా నిరార్ధణ పరీక్షలు నిర్వహించారు.

'కట్టడి సాధ్యమే.. ధారావే ఉదాహరణ'

డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ టెడ్రోస్ అధనోమ్

జెనీవా: కరోనా ఉగ్రరూపంతో ప్రపంచదేశాలు వణికిపోతున్నాయి. గత ఆరు వారాల్లోనే కేసులు రెట్టింపు కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అయినప్పటికీ వైరస్ వ్యాప్తిని అదుపులోకి తీసుకురావడం ఇప్పటికీ సాధ్యమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తెలిపింది. ఇందుకు భారత్‌లోని అతిపెద్ద మురికివాడ ధారావిని ఒక ఉదాహరణగా సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనోమ్ పేర్కొని అక్కడ తీసుకుంటున్న చర్యలపై ప్రశంసలు కురిపించారు. ఇటలీ,స్పెయిన్, దక్షిణకొరియా, ధారావిల్లో గతంలో కొవిడ్ ఉద్ధృతి దారుణంగా ఉన్నప్పటికీ.. సరైన చర్యల ద్వారా అక్కడ వైరస్‌వ్యాప్తిని నియంత్రణలోకి తీసుకువచ్చారని అధనోమ్ పేర్కొన్నారు. జెనీవాలో

తరువాయి 2లో..

వందేళ్లలో చూడని సంక్షోభమిది

భారతీయ రిజర్వ్‌బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్

దిల్లీ: దేశవ్యాప్తంగా గత వందేళ్లలో ఎన్నడూ లేని పరిస్థితులు నెలకొన్నాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ప్రస్తుత సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఆర్‌బీఐ అన్ని రకాల చర్యలు తీసుకుందని వివరించారు.ఎస్‌బీఐ బ్యాంకింగ్, ఎకనమిక్ కాన్క్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధి రేటుతో పాటు ఆర్థిక స్థిరత్వంపై ఆర్‌బీఐ దృష్టి సారించిం దన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత, తిరిగి కోలుకోగలిగే శక్తికి కరోనా సంక్షోభం పరీక్షగా నిలిచిందన్నారు. ఇప్పటి వరకు ఆర్‌బీఐ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఫలితాలిస్తున్నాయని చెప్పారు. గత ఫిబ్రవరి నుంచి మొదలుకొని ఇప్పటి వరకు వడ్డీ రేట్లను 250 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు గుర్తుచేశారు. మార్కెట్లో విశ్వాసం నింపేందుకు ద్రవ్య లభ్యత పెంచే దిశగా అనేక నిర్ణయాలు తీసుకున్నామని

తరువాయి 2లో..

ఎలాంటి సమస్యలున్నా నాకు ఫోన్ చేయండి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని సమీక్షా సమావేశం

పశ్చిమగోదావరి : కరోనా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఏలూరు కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ ముత్యాలు రాజు, ఎస్పీ నారాయణ నాయక్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏలూరు ఆశ్రమ్, తాడేపల్లిగూడెం, భీమవరం లోని కోవిడ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడిన

తరువాయి 2లో..

నెల రోజుల శ్రీవారి హుండీ ఆదాయం రూ.15.8 కోట్లు

తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనాలను పునరుద్ధరించి నెల రోజులు పూర్తి అయింది. కోవిడ్-19 వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా విధించిన లాక్‌డౌన్ వల్ల భక్తులకు శ్రీవారి దర్శనాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. లాక్‌డౌన్ సడలింపులతో జూన్ 11వ తేదీన శ్రీవారి దర్శనాలు తిరిగి ప్రారంభమయ్యాయి. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరిమిత సంఖ్యలోనే భక్తులకు అనుమతి తెలుపుతున్నారు. ఈ నెల రోజుల్లో 2 లక్షల 63 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నెల రోజుల్లో హుండీ ఆదాయం రూ. 15 కోట్ల 80 లక్షలుగా ఉంది. లక్ష మందికి పైగా భక్తులు తలనీలాలు సమర్పించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్స్ సేవలు

పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అగ్రిల్యాబ్‌కు, మార్కెట్ యార్డులో గోదాముల నిర్మాణానికి శంఖుస్థాపన

భీమునిపట్నం : రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలన్నీ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) అన్నారు శనివారం మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అందులో భీమిలి జోన్ 2 వ వార్డు సంగివలస, ఇందిరమ్మ కాలనీ లో 41.50 లక్షలతో .. రోడ్లు , సి సి. కాలువలు అలాగే . కేథరిన్ స్కూల్ వెళ్లే రోడ్డులో గల్లీ రో డ్ ఎస్.సి కాలనీ లో రోడ్లు, కాలువలు నిర్మాణాలు అక్కడ ఉన్న పెద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.అలాగే భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో 55 లక్షలతో సమగ్ర వ్యవసాయ ఉత్పాదకాల పరీక్ష కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.కరోన విజృంభిస్తున్న తరుణంలో ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని అన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా.. సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలింటర్స్ సేవలు అందిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో

తరువాయి 2లో..

కార్మికులకు రావల్సిన బకాయులను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం

భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ లాకౌట్ తర్వాత కార్మికులకు సెటిల్మెంట్ చేసిన తర్వాత మేనేజ్మెంట్ వారు బోనస్ తప్ప కార్మికులకు రావాల్సిన బకాయిలను తిరిగి ఇవ్వలేదని అగ్రిమెంట్ జరిగి ఈ నెల 23 కి సంవత్సరం కావొస్తోందని ఇంతవరకు యాజమాన్యం వారు ఎటువంటి పరిష్కారం జరప లేదని సుమారు 400 మంది కార్మికులకు పీఎఫ్ సొమ్ము కూడా చెల్లించలేదని కార్మికులు తమ బకాయిలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున మీరు కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించి కార్మికులు రావాల్సిన బకాయిలను మీరు వారితో మాట్లాడి ఇప్పించాలని వారు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఇందులో ఐ ఎన్ టీ యు సి నాయుకులు జీరు వెంకటరెడ్డి, డి అప్పలరెడ్డి, ఎం ఆదినారాయణ, టిఎంటియుసినాయుకులు దేముళ్ళు, ఎఐటియు నాయుకులు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ పట్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

భీమునిపట్నం : భీమిలి మండల కార్యాలయం లో సిబ్బందికి శనివారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమం లో అధికారులు తెలియజేస్తూ ఈ క్రాప్ బుకింగ్ పై గ్రామస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య శాఖ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయిన విశాఖపట్నం వ్యసాయ సంయుక్త సంచాలకులు లీలావతి మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ , ఈ ఖరీఫ్ విజన్ కు సంబంధించి రెవెన్యూ మరియు వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు రైతు వారి పంటను నమోదు చేయడం వలన రైతుకు పంట భీమా, పంట నష్ట పరిహారం, పంట కొనుగోలు, బ్యాంకు రుణాలు, మరియు సున్నా వడ్డీ రాయితీ, వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు.

ఫిషరీస్ ఏ డి ఎఫ్ పి లక్ష్మణరావు మాట్లాడుతూ మత్య శాఖ కు సంబంధించి కూడా నమోదు చేయాలని తెలియజేశారు.

ఎమ్మెల్యే పర్వత చొరవతో డ్రైనేజీలలో మట్టి, చెత్త తొలగింపు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో డ్రైనేజిలలో గత కొన్ని సంవత్సరములుగా డ్రైనేజీ లలో మట్టి, చెత్త లతో పూర్తిగా నిండి పోవడంవలన వర్షాకాలంలో వర్షాలకు నీరు ఎటూ వెళ్లే మార్గము లేక పోవడంతో మురికి నీరు అంతా రోడ్ల మీద ఉండడంతో ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పర్వత దృష్టికి స్థానిక వైసీపీ నేతలు తీసుకొని వెళ్లగా అందుకు ఆయన వెంటనే స్పందించి శనివారం పంచాయతీ సిబ్బంది వారి ఆధ్వర్యంలో...

మట్టితో కూరుకుపోయిన డ్రైనేజీలలో మట్టిని జేసీబీ తో డైనేజీలలో ఉన్న మట్టిని, చెత్తను స్థానిక వైసీపీ నేతలు కొండపల్లి అప్పారావు, దడాల. సతీష్, దారా. వెంకటరమణ, బొబ్బిలి.వెంకన్న,ఆశి. శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తిగా తొలగిస్తున్నారు.

శ్రీ దేవి విజ్ఞాన జ్యోతి ట్రస్ట్ అధినేత్రి

కీర్తి పట్నాయక్ సేవలకు పట్టాభిషేకం

అక్కయ్యపాలెం : కరోన లాక్ డౌన్ కారణంగా అనేక రకాలగా ఇబ్బంది పడుతున్న పేద బలహీన బడుగు దళిత వర్గానికి సంబంధించిన ప్రజలను ఎన్నో విధాలుగా ఆదుకొని సేవలు చేసినందుకు గుర్తించి దళిత సంఘాలు రాష్ట్ర జనరల్ సెక్రటరీ వేణు గోపాల్ జీవీఎంసీ 39 వార్డు సూపర్ వైజర్ సింహాచలం,

వార్డు సెక్రటరీ రేష్మ , శోభారాణి తదితర దళిత సంఘాల మహిళలు పాల్గొని బృంధావన పార్కు లో మహిళా సంఘాలు నాయకులు ప్రెసిడెంట్ గ్రేస్, సెక్రటరీ లూదియమ్మ , ఆమెకు ఘనంగా సన్మానం చేశారు.

అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా వైస్ ఛైర్మన్ గా పిట్టా నాగమణి

అన్నవరం : తూ.గో.జిల్లా అంతర్ జాతీయ హ్యూమన్ రైట్స్ (ఐ హెచ్ ఆర్ సి) తూర్పుగోదావరి జిల్లా వైస్ చైర్మన్ గా శ్రీమతి పిట్టా. నాగమణి ని జిల్లా చైర్మన్ పఠాన్ అహ్మద్ వలీఖాన్ అధ్వర్యంలో జగ్గంపేట యూటియఫ్ భవనంలో జరిగిన సమావేషంలో ప్రకటించి నారు.అనంతరం పఠాన్ అహ్మద్ వలీఖాన్ మాట్లాడుతూ అంతర్ జాతీయా హ్యూమన్ రైట్స్ మహిళలపై జరిగే అత్యచారలు అరికట్టడానికి కృషిచేస్తుందని,ఈ కమిటిలో ప్రజలకు స్వతహాగా సేవచేసెటువంటి వారిని తీసుకుంటామని,మండల స్థాయి నియోజకవర్గ కమిటీలు కూడాఏర్పటు చేయటం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పిట్టా. నాగమణి మాట్లాడుతూ ఖాన్ నా మీద పెట్టినటువంటి బాధ్యతను నేను సక్రమంగా నేరవేరుస్తా నని,మహిళల పట్ల ఎక్కడ అన్యాయం జరిగిన ముందు ఉండి వారికి సహకరిస్తానని నాకు వైస్ చైర్మన్ బాధ్యతను ఇచ్చిన ఖాన్ గారికి నా కృతజ్ఞతలు అని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

- పెదబయలు అదృశ్యమైన బాలుడు శవమై కనిపించాడు
- గలగండ పంచాయితీ సిరసపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి

పాడేరు రూరల్ (పెదబయలు) : తండ్రి అనుమానాలే నిజమైంది. గత ఆదివారం పశువుల కాపరులకు వెళ్ళిన తన ఒక్కగానొక్క ముద్దుల కుమారుడు రోహిత్ కుమార్ (13) వారం తర్వాత శవమై కనిపించాడు కుమారుడు కనిపించక తల్లిదండ్రులు వారం రోజులు నిద్ర ఆహారం లేక శోకసంద్రంలో పడ్డారు. వారం రోజుల్లో గాలింపు చర్యలు నిమిత్తం ఈరోజు ఉదయం అటు వైపు వెళ్లిన పలువురికి దుర్వాసన రావడంతో దగ్గరకు వెళ్లి చూడగా చెట్టు కొమ్మపై బాలుడి మృతదేహంతో వేలాడుతుంది తక్షణమే బాలుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు దీంతో తండ్రి మృతదేహాన్ని పరిశీలించి తను గారాబంగా పెంచుకున్న కుమారుని మృతదేహాన్ని చూసి బోరున విలపించాడు.

అయితే ఈ విషయంపై తండ్రి కృష్ణారావు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాడు ఆదివారం పసుపుల ఆనందరావు, చిట్టపులి భూపతి పడల్, కుంటూరు బొజ్జయ్య, వెచంగి హేమంత్ కుమార్ లతో కలసి తన కుమారుడు పశువులకాపాలకు వెళ్ళాడు.....

తన సెల్ఫోన్ ఎక్కడో పడిపోయిందని నెపంతో 7:00 సమయంలో ఆ నలుగురు తన వద్దకు వచ్చి చెప్పారని అన్నారు. మరలా నాలుగు రోజుల తర్వాత పోయిన సెల్ ఫోన్ వారే తెచ్చారు అని తెలిపారు. గత కొన్నాళ్లుగా కుటుంబీకులతో తగాదాలు ఉన్నాయని దానితో అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని తండ్రి కోరుతున్నారు. ఈ విషయంపై పెదబయలు ఏఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబానికి అప్పగిస్తామని తెలిపారు.

లాక్‌డౌన్ లో ప్రజలు బయటకు తిరగరాదు : జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం : లాక్ డౌన్ లో ప్రజలు బయటకు తిరగరాదని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీకాకుళం పట్టణంలో శుక్ర వారం నుండి లాక్ డౌన్ అమలు చేస్తున్నామన్నారు. ఇచ్ఛాపురం, పలాస పట్టణాల్లోనూ లాక్ డౌన్ అమలు అవుతందని ఆయన పేర్కొన్నారు. లాక్ డౌన్ పట్టణాల్లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే దుకాణాలు తెరచుటకు అనుమతించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఒంటి గంట తరువాత ప్రజలు కూడా తిరిగరాదని ఆయన స్పష్టం చేసారు. కరోనా కేసులు పెరుగుతున్న సంగతి ప్రతి ఒక్కరికీ విదితమేనని అన్నారు. జిల్లాలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా పలు పట్టణాల్లో లాక్ డౌన్ ప్రకటించగా, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా లాక్ డౌన్ పాటిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రోజు రోజుకు తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు బయట తిరగ రాదని అన్నారు. ప్రజలు విధిగా విధిగా మాస్కులు ధరించాలని, అత్యవసర సమయాల్లో బయటకు వచ్చే వారు భౌతిక దూరం పక్కాగా పాటించాలని ఆయన స్పష్టం చేసారు. తరచూ సబ్బుతో లేదా శానిటైజర్ తో చేతులు శుభ్రపరచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సూచనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడా వేడుకలు నిర్వహించరాదని, ఎక్కడా రద్దీ ఉండరాదని తెలిపారు. లక్షణాలు ఉంటే పరీక్షలకు రండి : కరోనా లక్షణాలు ఉన్న లేదా కరోనా అని అనుమానం ఉన్నా పరీక్షలకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫీవర్ సర్వే జరుగుతోందని, ఇంటికి వచ్చే ఆరోగ్య కార్యకర్తలు, ఎ.ఎన్.ఎంలకు సహకరించి వివరాలు అందించాలని అన్నారు. కరోనా వివక్ష ఉంటుందని ప్రాణాల మీదకు తెచ్చుకోరాదని, కరోనా వివక్ష చూపించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.

ఫోన్ ద్వారా స్పందన

-కరోనా కారణంగా ఫోన్ ద్వారా స్పందన కార్యక్రమం

- ప్రతి సోమ వారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు అర్జీల స్వీకరణ
- 08942 240605, 240606,9491222122 నంబర్లకు ఫోన్ ద్వారా తెలియజేవచ్చు

శ్రీకాకుళం: స్పందన కార్యక్రమాన్ని సోమ వారం ఫోన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి తెలిపారు. కోవిడ్ 19 కారణంగా వైరస్ వ్యాప్తి చెందకుండా భౌతికంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రతి సోమ వారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఫోన్ ద్వారా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ అర్జీలను, పిర్యాధులను 08942 240605, 240606, 9491222122 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చని డి.ఆర్.ఓ తెలిపారు. ఫోన్ ద్వారా తెలియజేయని వారు అర్జీలను spandanasrikakulam@gmail.com మెయిల్ అడ్రస్ కు కూడా పంపించవచ్చని ఆయన వివరించారు. ఫోన్, మెయిల్ ద్వారా అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె నివాస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారని డి.ఆర్.ఓ పేర్కొన్నారు. ప్రజలు దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలను భరించి శ్రీకాకుళం రావద్దని, కరోనా నివారణలో భాగంగా ఇంటి వద్దనే ఉండాలని ఆయన కోరారు.

మొదటి పేజీ తరువాయి

'కట్టడి సాధ్యమే.. ధారావే ఉదాహరణ'

జరిగిన ఓ వర్చ్యువల్ ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ..

'గత ఆరువారాల్లో ప్రపంచవ్యాప్తంగా కేసులు రెట్టింపు కంటే ఎక్కువగా నమోదయ్యాయి. వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉన్నప్పటికీ దానిని నియంత్రణలోకి తీసుకురాగలమని ప్రపంచవ్యాప్తంగా చాలా ఉదాహరణలు మనకు చూపిస్తున్నాయి. వీటిలో ఇటలీ, స్పెయిన్, దక్షిణ కొరియా, ముంబయిలోని ధారావి ఉన్నాయి. అతి పెద్ద మురికివాడ ధారావిలో.. వైరస్ గొలుసును తుంచివేయడానికి టెస్టింగ్, ట్రేసింగ్, ఐసోలేటింగ్, ట్రీటింగ్‌లాంటి చర్యలు చేపట్టారు' అని ట్రెడోస్ వివరించారు. నిబంధనల సడలింపులతో కేసుల సంఖ్య పెరగడాన్ని మనం చూస్తున్నామని.. జాతీయ ఐక్యత, ప్రపంచ సంఘీభావంతో తీసుకునే చర్యల ద్వారానే ఈ మహమ్మారిని నిలువరించగలమని పేర్కొన్నారు.

శనివారం నాటికి ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య 1.24 కోట్లకు చేరగా.. మరణాల సంఖ్య 5.5 లక్షలు దాటింది.

ఎలాంటి సమస్యలున్నా నాకు ఫోన్ చేయండి

మంత్రి ఆళ్ల నాని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత లేదని, దుప్పట్లు ఇవ్వడం లేదని, బాత్‌రూమ్‌లు సరిగా శుభ్రం చేయడం లేదని బాధితులు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి సమస్యలలను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా కోవిడ్ ఆసుపత్రుల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా 18002331077 టోల్ ఫ్రీ నెంబర్‌కు, లేదా నేరుగా నా నెంబర్‌కు ఫోన్ చేయండంటూ మంత్రి పేర్కొన్నారు. ప్రతిరోజూ 500 రూపాయలు వెచ్చించి ప్రతీ కరోనా రోగులకు పౌష్టికాహారం అందించేలా సీఎం జగన్ ఆదేశించారని మంత్రి గుర్తుచేశారు. కోవిడ్ సెంటర్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నుంచి ఏలూరులోని 71 హాట్ స్పాట్‌లలో ఆంక్షలు మరింత కఠినంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా కోవిడ్ లక్షణాలు ఉంటే వేగంగా టెస్టులు నిర్వహించి ఫలితాలు వచ్చే వరకు వారిని వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక ఆసుపత్రిలో ఉంచాలని ఆళ్ల నాని ఆదేశించారు.

వందేళ్లలో చూడని సంక్షోభమిది

చెప్పారు.

ఆర్థిక వృద్ధిని వీలైనంత త్వరగా పరుగులు పెట్టించడమే.. ప్రస్తుతం ఆర్‌బీఐ ప్రధాన లక్ష్యమని శక్తికాంత దాస్ తెలిపారు. యస్ బ్యాంక్ కుంభకోణంలో స్పందించిన తీరే.. ఆర్థిక స్థిరత్వాన్ని సాధించే దిశగా ఆర్‌బీఐ తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని వివరించారు. కరోనా సంక్షోభంతో ప్రపంచ వ్యాప్తంగా సరఫరా గొలుసులు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో భారత కంపెనీలు మెరుగ్గా స్పందించాయని తెలిపారు. లాక్‌డౌన్ ఎత్తివేసిన తర్వాత తిరిగి ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని.. దానికి సంబంధించిన సంకేతాలు స్పష్టంగా కనిపిస్తుట్లు వెల్లడించారు. ఈ మహమ్మారి వల్ల మూలధన వ్యయంలో కోతలు తప్పవని, నిరర్థక ఆస్తులు సైతం పెరిగే అవకాశం ఉందని శక్తికాంత దాస్ అంచనా వేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా వాలింటర్స్ సేవలు

ప్రతి పనికి కార్యాలయాల చుట్టూ తిరగటం తో పాటుఅనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసేవారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా..నిర్ణయాలు తీసుకొని. కరోన నియంత్రణ కోసం కృషి చేస్తున్నారని అన్నారు. పరిపాలనగా రాజధానిగా విశాఖ ఉంటుందని భీమిలీ మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పెట్టిన రైతు భరోసా కేంద్రతో రైతులకు పంటల అభివృద్ధి పంట పురుగు. నివరణలకై తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకొని... వ్యవసాయ లాభసాటిగా ఉండేలా.. రైతు కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి. సరైన పంటలు పండిచేలా అవగాహనన కల్పించటం జరుగుతుందని తెలిపారు. భీమిలి వైసీపీకొంచుకోటగా మారనుందన్నారు.

ఈ కార్యక్రమం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దబాబు, విశాఖపట్నం వ్యసాయ సంయుక్త సంచాలకులు లీలావతి, తహసీల్దార్ ఈశ్వరరావు, ఎంపిడి ఓ వెంకట రమణ, వ్యవసాయ శాఖ ఎ డి చదువుల సుబ్రమణ్యం వ్యసాయ అధికారిని సంధ్యా రత్న ప్రభ , నాయకులు వాసురాజు, యలమంచిలి సూర్యనారాయణ, సరగడ రఘునాద్ , బి బంగారు నాయుడు, డి కొండబాబు, చిల్లా సరళారాణి కరుణాకర్ రెడ్డి, జీరు వెంకట రెడ్డి, వాసుపల్లి జానకీ రామ్, డి హరికిరణ్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ నాయుడు, కోటి రెడ్డి,చిల్ల వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్-చైనా వివాదం సంచలన వ్యాఖ్యలు చేసిన అమెరికా అధికారి

వాషింగ్టన్: భారత్-చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా జాతీయ భద్రతా మాజీ సలహాదారు జాన్ బోల్టన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు పెరిగితే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు మద్దతు ఇస్తారనే గ్యారెంటీ లేదని అన్నారు. ఒక టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బోల్టన్ ఈ విషయం చెప్పారు.

చైనా తన అన్ని సరిహద్దుల్లో దూకుడుగా ప్రవర్తిస్తున్నదని ఈ కారణంగా.. జపాన్, ఇండియా, ఇతర దేశాలతో దాని సంబంధాలు క్షీణించాయని అన్నారు బోల్టన్. చైనా-భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ట్రంప్, భారత్ వైపు నిలుస్తాడనేది అనుమానమే అని తెలిపారు. నవంబర్ ఎన్నికల తరువాత ట్రంప్ ఇంకా ఏం చేస్తారో చెప్పలేమన్నారు. చైనాతో వాణిజ్య ఒప్పందాన్ని తిరిగి కొనసాగించినా ఆశ్చర్యపోవద్దని సూచించారు. రాబోయే కొద్ది నెలల్లో ట్రంప్ ఇలాంటి అన్ని విషయాల నుంచి పక్కకు తప్పింకుంటారన్నారు. ఈ సారి తనను ఎన్నుకోవడం కష్టమని తెలిసినందున ట్రంప్ సరిహద్దులో శాంతినే కోరుకుంటారని బోల్టన్ పేర్కొన్నారు. ట్రంప్ పరిపాలనలో 2018 ఏప్రిల్ నుంచి 2019 సెప్టెంబర్ వరకు అమెరికా జాతీయ భద్రతా సలహాదారుగా బోల్టన్ సేవలందించారు.

విశాఖ నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూటికుప్పల సూర్యారావు సతీమణి గృహలక్ష్మి అకాల మరణానికి చింతిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఏఎన్‌పి, నరసింహమూర్తి, సీఐ బెండి తిరుమలరావు, వీ-టిమ్ ఈవెంట్ ఆర్గనైజర్ వీరు మామ, 50వ వార్డ్ టీడీపీ అభ్యర్థి సనపల వరప్రసాద్, తదితరులు

అక్కయ్యపాలెం నరసింహనగర్ లో గల కృపామందిరంలో పాస్టర్ త్రిమూర్తి ఆధ్వర్యంలో కరోనా కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న దళిత పేద చిన్న పిల్లలకు శ్రీదేవి విజ్ఞాన జ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి కీర్తి పట్నాయక్ ఆధ్వర్యంలో బట్టలు 62 మంది పిల్లలకు, 50మంది పేదవారికి బియ్యం, 15 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.

ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై
చట్టపరమైన చర్యలు తప్పవు
-గాజువాక ఎమ్మార్వో చిన్నికృష్ణ

కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మార్వో

గాజువాక: ప్రభుత్వ భూమి ఆక్రమించినా, అక్రమ నిర్మాణం చేపట్టిన చట్టపరమైన చర్యలు తప్పవని గాజువాక ఎమ్మార్వో చిన్నికృష్ణ హెచ్చరించారు. శనివారం షీలానగర్ సబ్ రిజిష్టర్ కార్యాలయం సమీపంలో సర్వే నెం. 106పిలో సుమారు 1000 గజాలు ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైనట్లు సమాచారం రావడంతో అక్కడకు చేరుకొని పరిశీలించినట్లు తెలిపారు. కబ్జాకు గురైన స్థలాన్ని గుర్తించామని, ఆ స్థలాన్ని రక్షణగా పెన్సింగ్ వేస్తామని తెలిపారు. కబ్జాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఏవరినీ ఉపేక్షించేది లేదని అన్నారు.

ప్రభుత్వ స్థలం ఎక్కడైనా కబ్జాకు పాల్పడితే తమకు సమాచారాన్ని అందించాలని, తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోతో పాటు రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి పీఎంపాలెం లో గల నాయీబ్రాహ్మణులూ కొత్త కార్యవర్గంను ఎన్నుకొన్నారు. స్థానిక అవంతి ఫంక్షన్ హాళ్ళలో జిల్లా ప్రతినిధుల చల్లపల్లి అప్పలరాజు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడుగా దార్లపూడి నాగరాజు(శ్యామ్), కార్యదర్శి బందారు రాము, కోశాధికారిగా తోటాపల్లి తేజ ను ఎన్నికునట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ సుమారు 40 నాయీబ్రాహ్మణుల కుటుంబాలు సెలూన్ వృత్తి ద్వారా జీవిస్తున్నారని. ఈ సేవ సంఘం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలను ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నరవ పైడిరాజు, జిల్లా కోశాధికారి సుబ్బారావు, రాష్ట్ర యువత అధ్యక్షులు వెంపాడపు నూకరాజు, దేవగుప్త రమేష్, గండెడి సన్యాసిరావు, కోడూరు గణపతిరావు స్థానిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు టీచర్స్ సమస్యలు పై మంత్రి అవంతీకి వినతి పత్రం

భీమునిపట్నం : భీమిలి జోన్ పరిధిలో ఉన్న ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ ఉపాధ్యాయులు మంత్రి అవంతి శ్రీనివాసరావు ని కలిసి ప్రైవేటు టీచర్స్ సమస్యలు పై వినతి పత్రం శనివారం అందజేశారు. మంత్రి అవంతీ స్పందించి టీచర్లు ఎదురుకుంటున్న సమస్యలు పై చరిస్తున్నాం అని, ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్లు యూనియన్ అధ్యక్షులు వాండ్రసి సతీష్,ఉప్పల నవీన్, పి.అరుణ్ కుమార్, ఎం.ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరోనా పట్ల
అప్రమత్తంగా ఉండాలి
- వైసీపీ పట్టణ అధ్యక్షులు జానీ

అనకాపల్లి : కరోనా వైరస్ ప్రబులతున్న నేపద్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంఘా ఉండాలని, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు విజ్ఞప్తి చేసారు. శనివారం నర్సింగరావు పేటలోని టెలిఫోన్ ఎక్చేంజ్ వీధిలో ఆర్డీవో జక్కుల సీతారామరావు, కమీషనర్ శ్రీరామమూర్తులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా కరోనా పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను స్థానికులకు వివరించారు. వైరస్ నివారణకు తగిన ప్రాణలికలు రూపొందించి చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా ఆర్డీవో, కమీషనర్‌లను కోరారు. బ్లీచింగ్, శానిటేజ్‌ర్ స్ప్రేయింగ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అధికారులు పారిశు ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగులోకి ఎస్‌బీఐ నకిలీ బ్రాంచ్ బాగోతం

చెన్నై: బ్యాంకులకు కన్నాలు వేసే దొంగల గురించి తెలుసు. పెద్ద మొత్తంలో బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పరారీ అయ్యే ప్రబుద్ధుల గురించి తెలుసు. రొటీన్‌గా మోసాలు చేస్తే కిక్ ఏముంటుంది అనుకున్నారో ఏమో... ముగ్గురు వ్యక్తులు ఏకంగా నకిలీ ఎస్‌బీఐ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంఘటన తమిళనాడులోని కడలూరు జిల్లా పన్‌రూటి తాలుకాలో చోటు చేసుకుంది. 3 నెలల పాటు సాఫీగా సాగిన ఈ నకిలీ బ్రాంచ్ వ్యవహారం చివరికి ఓ ఎస్‌బీఐ కస్టమర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. ఈ ముగ్గురిలో ప్రధాన సూత్రధారి కమల్‌బాబు. తల్లి బ్యాంకు మాజీ ఉద్యోగి. ఓ పేరుమోసిన బ్యాంకులో పనిచేసి రెండేళ్ల కిందట ఉద్యోగ విరమణ చేశారు. తండ్రి పదేళ్ల కిందట చనిపోయారు. మరో వ్యక్తి ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నారు. మూడో వ్యక్తి రబ్బర్ స్టాంప్‌లను తయారీ చేస్తున్నారు.

బాగోతం బయట పడిందిలా: ఎస్‌బీఐ కస్టమర్ ఒకరికి ఈ బ్రాంచ్‌పై అనుమానం వచ్చి స్థానిక బ్రాంచ్ మేనేజర్‌కు సమాచారం ఇచ్చారు. సదరు మేనేజర్ ఈ సమాచారాన్ని జోనల్ ఆఫీసుకు తెలియజేశారు. ఎస్‌బీఐకు సంబంధించి పన్‌రూటీలో కేవలం 2 బ్రాంచులకు మాత్రమే అనుమతులున్నాయని మూడోది బ్రాంచ్ నకిలీదని జోనల్ అధికారులు నిర్ధారించారు. నకిలీ బ్రాంచ్‌ను సందర్శించి అందులో సోదాలు నిర్వహించారు. అదృష్టవశాత్తు ఈ బ్రాంచ్ నుంచి ఎలాంటి లావాదేవీలు జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కస్టమర్లకు ఏమాత్రం అనుమానం రాకుండా వ్యవస్థలు, మౌలిక సదుపాయాల రూపకల్పన చూసి అధికారులు విస్తుపోయారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఇంకేముంది కటకటాల్లోకే: సమాచారం అందుకున్న పన్‌రూటీ పోలీసులు ఈ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కేసును నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని పోలీసు ఇన్‌స్పెక్టర్ అంబేద్కర్ తెలిపారు.

వాలంటీర్లకు బియ్యం పంపిణీ చేసిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్ఫూర్తితో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు నమ్మి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో నేడు కరోనా కట్టడిలో నిత్యం సేవలందించిన వాలంటీర్లకు శనివారం బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కొనియాడారు, వాలంటీర్లు కరోనా టైం లో మన రాష్ట్ర ప్రజలకి ఎనలేని సేవలందిం చారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బీ. కాంతారావు, రెండవ కార్పొరేటర్ అభ్యర్థి శిల్ల సరళా రాణి కరుణా కర్ రెడ్డి ,4 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కొండ బాబు , భీమిలి పట్టణం వర్కింగ్ ప్రెసిడెంట్ జగుపిల్లి ప్రసాద్ , భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకట రెడ్డి భీమిలి పట్నం యువజన విభాగం అధ్యక్షుడు బింగీ హరి కిరణ్ రెడ్డి , విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభాకర్ నాయుడు, భీమిలి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పందిరి విజయ్, అక్రమని చిన్న బాబు,ఉప్పాడ నాగేశ్వరరావు,జీ.వీ రమణ, భాస్కర్ రెడ్డి ,కొప్పల రమేష్ ప్రభావతి , శిల్లా వంశీ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చిల్ల సూర్య నారాయణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

స్పందన బాబురావుకు సత్కారం
- బాబురావు సేవలు ప్రశంసనీయం
- మరిన్ని సేవలు అందించాలి
- పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళా విజయప్రసాద్



స్పందన బాబురావును సత్కరిస్తున్న మళ్ళా

ములగాడ: నిస్వార్థంగా, లాభాపేక్ష లేకుండా, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్నలు అందుకుంటూ నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సంధర్భంగా గుడెల బాబురావు (స్పందన బాబురావు)ను మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా కన్వీనర్ డా. మళ్ళ విజయప్రసాద్ ఘనంగా సత్కరించారు. సాలువ కప్పి పుష్పగుచ్ఛానిచ్చి సత్కరించారు. శనివారం నగరంలోని మళ్ళా స్వగృహంలో ఏడు వార్డుల వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మళ్ళా పాల్గొని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని 40,58,59, 60,61,62,63(ఏడువార్డులు)వార్డులలో సేవలు అందిస్తు, ప్రజల మన్నలను పొందుతున్న బాబురావు "నిస్వార్థ సేవకు నిలువటద్దం" అని కొనియాడారు. ఒక ప్రక్క ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ మరో ప్రక్క స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతం కావడం అభినందనీయమని అన్నారు.

మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని, సమాజంలో మంచి గుర్తింపు పొందాలని మళ్ళా ఆభావాన్ని వ్యక్తం చేసారు. స్పందన బాబురావు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చింది మళ్ళా విజయప్రసాద్‌అని తను ఎప్పటికి మళ్ళాకు కృతజ్ఞుడునని అన్నారు.

ప్రజా సేవంటే తనకు ప్రాణమని, అవకాశం ఉన్నంతలో తను ప్రజసేవకే అంకితమని, ఎవరు, ఏ క్షణంలోనైన పిలిచిన పలికేందుకు, ప్రజాసేవ చేసేందుకు మళ్ళా ఆశిస్సులతో సిద్దంగా ఉంటానని అన్నారు. తనకు అభి నందనలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలని అన్నారు. మరిన్ని ప్రజా సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

ప్రజా ఆకాంక్ష నెరవేర్చాలి..
- రాజమహేంద్రవరం లో విలీనం చేయాలి
- చుండ్రు శ్రీ వర ప్రకాష్

మండపేట:- మండపేట నియోజకవర్గ న్నీ అమలాపురం పార్లమెంటు నుండి రాజమహేంద్రవరం కు మార్పు చేసి నూతనంగా ఏర్పడే రాజమహేంద్రవరం జిల్లాలో మండపేట ను విలీనం చేయాలని మండపేట మునిసిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ డిమాండ్ చేశారు.స్థానిక మీడియా తో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలపై పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మండపేట నియోజకవర్గం రాజమహేంద్రవరం జిల్లాలో కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. మండపేట నియోజకవర్గం అమలాపురం జిల్లాలో కలిస్తే ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తొలుత ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాలను ప్రజాభీష్టం మేరకు పునర్విభజన చేయాలన్నారు. ఇందులో భాగంగా మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం పార్లమెంట్ లో విలీనం చేసి తద్వారా రాజమండ్రి జిల్లాలోనూ భాగం చేయాలని కోరారు. గతంలో మండపేట నియోజకవర్గం రాజమహేంద్రవరం పార్లమెంట్ లో భాగంగానే ఉండేదన్నారు. ఇదే సమస్యపై 2019 అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఇక్కడి ప్రజలు తరుపున తన గళం వినిపించారని పేర్కొన్నారు. ఆయన పోరాటాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాల్సి బాధ్యత ఇక్కడి ప్రజలపై ఉందన్నారు. జిల్లా ప్రజల అందరి మనోభావాలను గౌరవిస్తూ రాజమహేంద్రవరం జిల్లాలో గోదావరి పేరు ఉండేలా చూడాలన్నారు. ఇప్పుడు చేయకపోతే మరి కొన్ని సంవత్సరాలు పాటు వీటిని మార్చేందుకు అవకాశం ఉండదన్నారు. ఈ రెండు అంశాలపై మండపేట నియోజకవర్గ ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా పోరాట సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఐక్యంగా ఉద్యమించి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భౌగోళికంగా అమలాపురం దూరంగా ఉంటుంద న్నారు. అదే రాజమహేంద్రవరం అతి దగ్గరగా ఉంటుందని తెలిపారు. ఆచార వ్యవహారాలు సంస్కృతి, భాష, యాస అన్ని రాజమహేంద్రవరం తోనే మండపేట కు ముడి పడి ఉన్నాయని చెప్పారు. అత్యధిక జనం రాజమహేంద్రవరం లో విలీనం కు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. మండపేట వాసుల విలీన డిమాండ్ సాకారం కోసం అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేసారు. విలీనం భావి తరాల భవిష్యత్ కు సంబంధించిన అంశమని ,తర్వాతి తరం ఆశలు నెరవేర్చాల్సి బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు. దీనిపై అన్ని పార్టీ ల నాయకులు సలహాలు, సూచనలు తెలియజేసి జె ఏ సి ఏర్పాటు కు ముందుకు రావాలని కోరారు.

విజయభాను సంపాదకీయం

ఆహారం విషతుల్యమైతే..!?

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంటున్న ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన అవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.

ఇంటికే కరోనా కిట్

- ఐసొలేషన్‌లో ఉన్న వారికి సరఫరా - తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం

హైదరాబాద్: ఇంట్లో ఉండి చికిత్స పొందుతున్న కరోనా బాధితులకు వారిళ్ల వద్దకే 'ఐసొలేషన్ కిట్'ను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ సమయంలో చికిత్సకు అవసరమైన ఔషధాలు, మాస్కులు, శానిటైజర్లను సర్కారే ఉచితంగా సమకూర్చనుంది. కోఠిలోని ఆరోగ్య కార్యాలయంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా బాధితులకు కిట్లను అందజేయాలని ఆదేశించారు. ఐసొలేషన్ అవస్థలను తప్పించడానికే..

కరోనా కేసులు ఉధృతమవుతుండడంతో.. అంతే స్థాయిలో ఇంట్లోనే ఉండి చికిత్స పొందుతున్నవారి (హోం ఐసొలేషన్) సంఖ్య కూడా పెరుగుతోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 10వేల మందికి పైగా ఇళ్లలోనే చికిత్స పొందుతున్నారు. వీరిలో తొలుత ఎటువంటి లక్షణాలు లేకపోయినా.. రెండు మూడు రోజులు గడిచే సరికి జ్వరం, దగ్గు, గొంతునొప్పి వంటి లక్షణాలు స్వల్ప స్థాయిలోనైనా బయటపడుతున్నాయి. కొందరిలో లక్షణాలతోనే కొవిడ్ వెలుగులోకి వస్తోంది. ఈ క్రమంలో తమ ఆరోగ్యంపై వారిలో ఆందోళన నెలకొంటోంది. ఏం మందులు వాడాలి? ఎలా వాడాలి? ఎవరిని సంప్రదించాలి? ఇటువంటి ఆలోచనలు భయాందోళనలను మరింత పెంచుతున్నాయి. ఎందుకంటే ఒక్కసారి పాజిటివ్‌గా నిర్ధారణ అయిన తర్వాత.. ఆ వ్యక్తి ఇంట్లోంచి బయటకు రావడానికి వీలుండదు. మరో మనిషి తోడు లేని పరిస్థితుల్లో మందుల కోసం బాధితుడే తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తోంది. ఇది సామాజిక వ్యాప్తికి కారణమవుతుందనే అవగాహన బాధితుల్లో ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. పైగా ఆ మందులు సరైనవేనా? ఎంత మోతాదులో వాడాలనే పరిజ్ఞానం కూడా ఎక్కువమందిలో ఉండదు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న సమాచారాన్ని ప్రాతిపదికగా తీసుకొనో, ఎవరైనా తెలిసినవారు చెప్పింది వినో వాటిని వాడాల్సి వస్తోంది. సరైన మార్గనిర్దేశం లేకుండా ఔషధాలు వాడటం వల్ల దుష్ఫలితాలు తలెత్తే ప్రమాదమూ పొంచి ఉంది. ఐసొలేషన్ బాధితులు అనుభవిస్తున్న ఈ అవస్థలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, వారి చేరువకే అవసరమైన ఔషధాలను అందించాలనే ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తాజాగా తీసుకొంది. 17 రోజుల పాటు ఇంట్లో ఉండాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్లుగా కిట్‌లో వస్తువులు, ఔషధాలను సమకూర్చనున్నారు.

పంపిణీ ఎలా?

మున్ముందు కేసుల తీవ్రత పెరుగుతుందనే ఆందోళన నెలకొనడంతో..భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

బాధితుడు ఇంట్లోనే చికిత్స పొందుతున్నారనే సమాచారాన్ని వైద్యాధికారులు నిర్ధారించుకోగానే.. సమీప ప్రభుత్వ వైద్యశాల నుంచి కిట్లను నేరుగా వైద్యసిబ్బంది బాధితుని ఇంటికెళ్లి అందజేస్తుంది. ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నా సరే..

బాధితులందరికీ కిట్లను ఇస్తారు. నిత్యం వైద్యసిబ్బంది ఫోన్ ద్వారా వారి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకుంటుంది. ఇలా బాధితులకు ప్రభుత్వం బాసటగా నిలువనుంది.

ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ రూ.లక్ష!!

- హైదరాబాద్‌లో అక్రమంగా ఆక్సిజన్ సిలిండర్ల అమ్మకాలు

- రెండు ముఠాల గుట్టు రట్టు చేసిన వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్ : ఓవైపు ఆక్సిజన్ అందక కోవిడ్ బాధితుల ప్రాణాలు గాల్లో కలిసిపోతుంటే.. మరోవైపు కొందరు ఆక్సిజన్ సిలిండర్ల దందాకు తెరలేపారు. అక్రమంగా ఆక్సిజన్ సిలిండర్లు అమ్ముతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈక్రమంలో సిలిండర్ల దందాపై పక్కా సమాచారం అందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ఆ ముఠాను అరెస్టు చేశారు.

హైదరాబాద్‌లో అనుమతులు లేకుండా ఆక్సిజన్ సిలిండర్లు అమ్ముతున్న రెండు ముఠాలపై దాడి చేసిన పోలీసులు 34 ఆక్సిజన్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. పలు క్లీనిక్‌లు, ఆస్పత్రులు, వ్యక్తిగతంగా కొందరికి ఈ ముఠాలు ఆక్సిజన్ సిలిండర్లు అమ్మినట్టు పోలీసులు గుర్తించారు. ఒక్కొక్క సిలిండర్‌కు లక్ష రూపాయలు వసూలు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు అప్పగించామని తెలిపారు. నగరంలో సిలిండర్ల అమ్మకాల పై దృష్టి సారించామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఆక్సిజన్ సిలిండర్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేనేమీ రిమోట్ కంట్రోల్‌ని కాదు : శరద్ పవార్

ముంబై : మహారాష్ట్రలో లాక్‌డౌన్ సడలింపు అంశంపై ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, తనకు మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు తలెత్తలేదని ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ స్పష్టం చేశారు. శివసేన మానస పుత్రిక సామ్నాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భాగంగా పవార్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో జూలై 31 వరకు విధిందిన లాక్‌డౌన్ నిబంధనల్ని సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో శరద్ పవార్ కీలకంగా వ్యవహరించారని, అసలు లాక్‌డౌన్ నిబంధనల్ని సడలించడం సీఎం ఉద్ధవ్‌కు ఏ మాత్రం ఇష్టం లేదని పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరికి అభిప్రాయ బేధాలు తలెత్తాయన్న వార్తల్ని పవార్ ఖండించారు.

'ముఖ్యమంత్రితో సన్నిహితంగానే ఉన్నాను. కార్మిక సంఘాలు, వివిధ వ్యాపార యజమానులతో చర్చలు జరిపి దాని ఆధారంగానే ఓ అభిప్రాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాను. దానిపై ఆయన సానుకూలంగా స్పందించారు.' దీన్ని అభిప్రాయ భేదం అని ఎలా అంటారని పవార్ ప్రశ్నించారు.

కరోనా అత్యధికంగా ప్రభావితం అయిన ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో సైతం ఆంక్షలను ఎత్తివేశారని గుర్తుచేసిన పవార్..తిరిగి ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభించకపోతే దేశానికే నష్టం వాటిల్లుతుందని తెలిపారు. దీని ద్వారా కరోనా కంటే ఎక్కువ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

సమయం

కర్మ ప్రారబ్ధం

ఆరతార మూర్తులకు సైతం
కర్మ ప్రారబ్ధం తప్పదు
సంచిత, పురాకృత కర్మల
ఫలితం తప్పించుకొనుట అసాధ్యం
సుఖదుఃఖముల యందు సమదృష్టి
సర్వజీవ, సర్వమానవ సమానత్వ భావన
శృతి మించిన రాగద్వేషాదులు త్యజించుట
మన జీవన ప్రథమ కర్తవ్యం
సాదభావన, కర్మఫలములు త్యజించుట
తామరాకు పై నీటిబొట్టు జీవనం
ఈశ్వరార్పణ బుద్ధితో కర్మాచరణ
జనుల సేవతో జీవితాన్ని గడపడమే
జనార్ధనుని సేవ అన్నది ఆర్యక్తి

...కవితా రచన
సి.ప్రతాప్

పంచాంగం

మాసం : ఆషాడం; తిథి: సప్తమి ప.2.36; ఉ.భా.ఉ.8.09; రా.వ.9.27ల 11.13.

ఆదివారం 12-07-2020

మేషం : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

వృషభం : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం.

మిధునం : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకం : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరి గినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

సింహం : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

కన్య : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

తుల : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

వృశ్చికం :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగు తాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

ధనుస్సు : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

మకరం :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

కుంభం : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవుతాయి.

మీనం : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

అయ్యప్ప చింతనతో...

అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణువులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణువుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విష్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతా వరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రిం చడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరి సమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ,రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

సంకీర్తన

ఉచిత బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా కాలేదు

మాట్లాడుతున్న జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి శివప్రసాద్

గొలుగొండ : గొలుగొండ మండలం ఏటి గైరంపేట రేషన్ డిపో ద్వారా సరఫరా జరిగిన ఉచిత బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా జరిగిందంటూ జరిగిన విస్తృత ప్రచారంలో వాస్తవం లేదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్.శివ ప్రసాద్ దృవీకరించారు. ఏటి గైరంపేట రేషన్ డిపో నెంబరు 27ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిపోకి 87 క్వింటాళ్లబియ్యం సరఫరా చేయగా 60 క్వాంటాళ్లు ఇప్పటికే సరఫరా చేయ డం జరిగిందన్నారు. ఇంకా 27 క్వింటాళ్లు సరఫరా జరగాల్సి ఉందన్నారు.

అయితే ప్లాస్టిక్ బియ్యం వచ్చాయంటూ ప్రచారం చేసిన వారిని విచారణ చేశామని అన్నారు. అలాగే సరఫరా చేసిన బియ్యాన్ని నీటిలో వేసి చూడగా ఒక గింజ కూడా తేలలేదని, అదే బియ్యాన్ని వంట వండి కూడా పరీక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ బి.వెంకటరమణ, నర్సీపట్నం గొడౌన్ ఇన్‌చార్జ్ రమేష్, గొలుగొండ తహశీల్దార్ కె.వెంకటేశ్వరావు, ఆర్ఐ నరసింహరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ధర్మానగర్ లో మదర్ బ్లెస్సింగ్ పాత్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

విశాఖపట్నం : సామాజిక సేవలో భాగంగా మదర్ బ్లెస్సింగ్ పాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ధర్మానగర్ లో నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. సుమారు 400 నిరుపేద కుటుంబాలకు సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మదర్ బ్లెస్సింగ్ పాత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చింతాడ సూర్యం చేతుల మీదుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ప్రారంభించినప్పటి నుంచి నిర్విరామంగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు చింతాడ ప్రదీప్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. లాక్ డౌన్ సమయంలో కూడా పలు మురికివాడ ప్రాంతాల్లో ప్రతీ నిరుపేదకు అండగా నిలవడం జరిగిందన్నారు. పతీ కుటుంబానికి నిత్యవసర సరుకులు అంద జేయడం జరిగిందని చెప్పారు. లాక్ డౌన్ కఠినంగా అమలు అవుతున్న సమయంలో చాలా మంది కి పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని, తినడానికి ఆహారం కూడా లేక అవస్థలు పడ్డారని తెలిపారు. లాక్ డౌన్ వలన నిరుపేదల బతుకులు చాలా దయనీయంగా మారాయని చెప్పారు. ఆ సమయంలో కూడా ఈ ట్రస్ట్ ముందుకు వచ్చి ఎంతో మందికి ఇతోధికంగా సహాయం చేసిందన్నారు. మదర్ బ్లెస్సింగ్ పాత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చింతాడ ప్రదీప్ మాట్లాడుతూ లాక్ డౌన్ అమలు నుంచి నేటి వరకు నగరంలో చాలా ప్రాంతాల్లో తమ ట్రస్ట్ తరుపున సేవలు అందించామని చెప్పారు. ఆ నేటికి కూడా ఆ సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. నేడు ధర్మానగర్ లో కూడా అక్కడి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా తాము ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్ లో కూడా ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ధనాల తులసి రామ్, గండి రాజేశ్వరి, పెదపాటి ధనలక్ష్మి,గండి నవీన్, పూడి అంజు, చింతాడ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో పట్టించుకునే నాథులే లేరు

కాశీపట్నం పంచాయితీ బంగారమ్మ పేట గ్రామంవద్ద వాహన చోదకులు చుక్కలు చూపిస్తున్న రహదారి

అనంతగిరి: మన్యంలో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంతగిరి మండలం కాశీపట్నంపంచాయతీ బంగారమ్మ పేట గ్రామం వద్ద రోడ్డు కి ఆనుకొని ఉన్న కొండపైనుంచి మట్టి దిబ్బలు వర్షాలకు కరిగిపోయి రోడ్డుపైకి వస్తున్నాయి అంతా బురదతో కూడిన మట్టి రోడ్డుపైకి రావడంతో వాహనాలు రాక పోకలు ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది .గతంలో ఇదే ప్రదేశంలో ఒక ద్విచక్ర వాహనం అదుపు తప్పి జారి పడడంతో తలకి బలమైన గాయం తగిలి విశాఖపట్నం ఆస్పత్రిలో వైద్యం అందుతూ చనిపోవడం జరిగింది. నిత్యం అరకు ,అనంతగిరిపర్యాటకులతో ఎప్పుడు రహదారి వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది ఈ రహదారి పై మట్టిదిమ్మలు పడడంతో రోడ్డంతా బురదబురదగా మారి రాత్రిపూట వచ్చే వాహనాలు అదుపుతప్పే ప్రమాదాలుజరుగుతున్నా .దీనిని పట్టించుకునే నాథుడే లేడు అధికారులు, నాయకులు ఇదే రహదారిపై నిరంతరం వెళ్తు చూస్తున్నారు. కానీ ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మట్టి పడగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి శనివారం ప్రాకారసేవ ఘనంగా జరిగింది.ఉదయం10 గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన వెండి తిరుచ్చిపై ఆశ్శీసులు గావించి భక్తుల గోవింద నామస్మరణాలు,మేళ,తాళాలు సడుమ శ్రీ స్వామి, అమ్మవార్లను ముమ్మారు ప్రాధాన రాజగోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బ్రమరాంబ, సూపరింటెండెంట్ పెండ్యాల.భాస్కరరావు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ బి.యస్.ఎన్.రాజు భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవునికి 1800 గ్రాముల వెండి వస్తువులు బహుకరణ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం తొండంగి గ్రామానికి చెందిన వడ్డాది.చిట్టి రామారావు జయలక్ష్మి దంపతులు సుమారు రూ.1,20,000/- విలువ గల 1,800 గ్రాముల వెండి వస్తువులను దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

సామాజిక కార్యకర్త కుటుంబానికి అరకు ఎంపీ భర్త శివప్రసాద్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న ఎంపి భర్త శివప్రసాద్

కొయ్యూరు : సామాజిక కార్యకర్త కుటుంబానికి అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త శివప్రసాద్ ఆర్థిక సహాయం చేశారు. విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెద్దమేడపల్లి గ్రామంకు చెందిన వడ్డీ చిన్నారావు అనే సంఘ సామాజిక కార్యకర్త ఉన్నత విద్యనసభ్యఇంచి నిరుపేద కుటుంబం నేపథ్యంలో ఉపాధి లేక గత కొంత కాలం నుంచి కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణ కష్టంగా మారిందని విశాఖపట్నంలోని ఎంపి క్యాంపు కార్యాలయానికి వచ్చి శివప్రసాద్‌కు వివరించడంతో ఆర్థిక సాయం చేసి ఉపాధి కల్పించే విధంగా చేస్తానని ఎంపి భర్త శివప్రసాద్ హామీ ఇచ్చారు.

బి.కింతాడలో కరోనా కేసు నమోదు

- మండలాన్ని కలవరపరుస్తున్న కరోనా - మూడు గ్రామాల్లో నలుగురికి పాజిటివ్

దేవరాపల్లి : దేవరాపల్లి మండలాన్ని కరోనా కేసులు కలవరపరుస్తున్నాయి. ఇటీవల కాలంలో రెండు గ్రామాల్లో మూడు పాజిటివ్ కేసులు నమోదు కాగా శనివారం మరో కరోనా పాజిటివ్ కేసు మండలంలోని బోయిల కింతాడ కేసు నమోదు కావడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బి. కింతాడ గ్రామానికి చెందిన 24 ఏళ్లు యువకుడు ఈ నెల 3న విజయవాడ నుంచి గ్రామానికి రాగా అతడిని వెంటనే వైద్య పరీక్షలకు చోడవరం తరలించి టెస్ట్ చేయించామని ఆ పరీక్షలలో ఆ యువకుడుకు పాజిటివ్ వచ్చినట్టు మండలంలోని వేచలం పి హెచ్ సీ వైద్యాధికారిణి బి. హారిక తెలిపారు. వెంటనే అతనికి మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి కి తరలించారు. కరోనా కేసు నమోదు అయినా ప్రాంతాన్ని శానిటేషన్ చేయించి కంటైన్మెంట్ జోన్ గా ప్రకటించారు. ఇటీవల కాలంలో వేచలంలో ఒక కేసు, కాశీపురంలో రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. మండలంలో కేసులు పెరగడంతో మండల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

ఒక పక్క అధికారులు, వైద్య సిబ్బంది కరోనా పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని జాగ్రత్తలు పాటిస్తే చాలు అని అవగాహన కల్పిస్తున్నారు . ప్రతి ఒక్కరూ మస్క్ ధరించి, భౌతిక దూరం పాటించాలన్నారు.

పాత్రికేయులకు ఫేస్‌షీల్డ్‌లు అందజేత

యానాం : స్థానిక షకీలా ల వీధికి చెందిన పట్టా భైరవ ప్రసాద్ తల్లి స్వర్గీయ పట్టా సరోజిని జ్ఞాపకార్థం శనివారం పాత్రికేయులకు ఫేస్ షీల్డులు మినీ సివిల్ స్టేషన్ లోని పాత్రికేయుల రూములో అందజేసి ఆయన మాతృత్వాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానం నియోజవర్గంలో కరోనా వైరస్ రోజు రోజుకి విజృంభించడంతో పాత్రికేయులు వారి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఆయా ప్రాంతాలకు వెళ్లి వార్తలను సేకరించి ప్రజలను అప్రమత్తం చేస్తూ సమాజానికి వార్తలు అంది స్తున్నారని ఇలాంటి పాత్రికేయులకు వైరస్ బారిన పడకుండా ఉండేందుకు నా తల్లి అయిన స్వర్గీయ సరోజిని జ్ఞాపకార్థం సుమారు 60 మందికి ఈ ఫేస్ షీల్డులను అందజేసినట్లు తెలి పారు. పాత్రికేయులు శివ శేషుబాబు, వెంకటేష్, అశోక్ కుమార్ ప్రీతికర పాత్రికేయులు పాల్గొన్నారు.

కరోనా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం

అనకాపల్లి : కరుణ కేసులు తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కరోనా పట్ల అవగాహన కలిగి ఉండాలని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం కోరారు .శనివారం స్థానిక గవరపాలెం లోని సంతోషి మాత ఆలయం వద్ద జై అనకాపల్లి సేన ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్ లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా జై అనకాపల్లి సేన అధ్యక్షుడుకొణతాల సీతారాం మాట్లాడుతూ పట్టణంలో నమోద వుతున్న ప్రతి పది కేసుల్లో సగం కేసులు గవరపాలెం ప్రాంతంలో నమోదుకావడం ఆందోళనకరం అన్నారు. కొంత మంది లక్షణాలు లేనప్పటికీ పాజిటివ్‌గా చూపిస్తున్నా యని, ఇటువంటి సమయంలో బయటికి రావడం తప్పనిసరి పరిస్థితుల్లో మనకు మాస్కులు, శానిటైజర్ లు మన జీవితంలో ఒక భాగం అయిపోయాయి అని అన్నారు. కరోనా వ్యాప్తిని అడ్డు కునేందుకు తమ వంతు లో భాగంగా మాస్కులు, శానిటైజర్ లను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మాస్కులు ధరించికరోనా వ్యాప్తిని అదుపు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రోగనిరోధక శక్తి పెంచే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసు కోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో బి మధు బీదాడి బుజ్జి, దిలీప్, కాండ్రేగుల రామ చంద్రరావు, కాండ్రేగుల కిరణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

గ్రామ/వార్డు సచివాలయాల్లో యూజర్ ఛార్జీల వసూళ్లు ఆలోచన విరమించుకోవాలి : - సీపీఎం

విశాఖపట్నం : గ్రామ/ వార్డు సచివాలయ సేవలకు ఇకపై యూజర్ చార్జీలు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. మీసేవా కేంద్రాల్లో వసూలు చేస్తున్న మాదిరిగానే సచివాలయాల్లో కూడా యూజర్ చార్జీలు వసూళ్లు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక శాఖ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు యూజర్ చార్జీలు వసూళ్ళు చేయాలనుకోవడం సహేతకమైనదికాదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గ్రామ, వార్డు సచివాలయ లక్ష్యానికి ఇది విరుద్ధం.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచనకు స్వస్తి చెప్పాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

పిచ్చి మొక్కలకు కేరాఫ్ కాయ్యూరు ఎంపిడిఒ కార్యాలయం

కార్యాలయ ఆవరణంతా పెరిగిపోయిన పిచ్చిమొక్కలు

పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్న కొయ్యూరు ఎంపిడిఒ కార్యాలయం

కొయ్యూరు : పిచ్చి మొక్కలకు కేరాఫ్‌గా కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయం తయారైంది. కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. ఈ కార్యాలయానికి అనేక మంది వివిధ పనులపై వస్తుంటారు. పిచ్చి మొక్కలను చూసి ఆశ్చర్య పోతున్నారు. స్వచ్ఛభారత్ పాటించండి. పరిసరాలను శుభ్రంగా ఉంచండి అని చెప్పే అధికారుల కార్యాలయాలే ఇలా స్వచ్ఛతకు దూరంగా ఉండటం చూసి ముక్కున వేలాసు కుంటున్నారు. ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలతో పాటు వయ్యారిభామ మొక్కలు కూడా అధికంగా పెరిగాయి. ఈ మొక్కల వల్ల జ్వరం వంటివి వస్తాయని పలువురు అంటున్నారు. అంతేకాకుండా పిచ్చిమొక్కలు పెరిగి పోవడం వల్ల విష పురుగులు, పాముల సంచారం కూడా ఉంటుందని పలువురు భయాందోళన చెందు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.

టీడీపీ శ్రేణులకు నిత్యావసరాల పంపిణీ

విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ మేరకు జివియంసి పరిధి 38వవార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిని గోడి విజయలక్ష్మి, గోడి నరసింహాచారి ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ బురుజుపేటలోని వారి నివాసంలో టీడీపీ సీనియర్ నాయకులు, బూత్ ప్రెసిడెంట్లకు బియ్యం, కందిపప్పు, పంచదార, గోధుమపిండి, చింతపండు వంటి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహాచారి మాట్లాడుతూ, లాక్‌డౌన్ కారణంగా వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని నిత్యావసరాలు అందజేశామన్నారు.

సేవా కార్యక్రమా లకు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు.

ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న నిరుపేద ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యం

వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు

అనకాపల్లి : కరోనా రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ లక్ష్యమని, వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. కరోనా వైరస్ విజృంభిస్తున్న సమయంలో, కరోనా రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని, ఎమ్మెల్యే అమర్‌నాథ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అందులో భాగంగా అధికారులతో చర్చించి, రేబాక పాలిటెక్నిక్ కళా శాలను కోవిడ్ ఆసుపత్రిగా మార్చారాని అన్నారు. అలాగే రోగులకు మంచాలు, స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేసారని, అన్నారు.

రోగులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్యం అందిం చాలన్నదే ఎమ్మెల్యే అమర్‌నాథ్ లక్ష్యమని ఆళ్ల నాగేశ్వర రావు అన్నారు.

రెండు ప్రాంతాలకు హైమాస్క్ వెలుగులు

హైమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్

సబ్బవరం : మండల కేంద్రంలో రెండు ప్రాంతాలలో హైమాక్స్ వెలుగులు శుక్రవారం రాత్రి రెండు ప్రాంతాలలో ఒకటి పాతరోడ్డుదరి గుల్లేపల్లి దగ్గర జోడుగుల్లు రైవాడ వాలు దగ్గర పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ సుమారు ఆరు లక్షల నిధులతో హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధీప్‌రాజ్ మాట్లాడుతూ మలుపులు వద్ద వెలుగులు నింపడం వలన ప్రమాదాలు జరగవని ఆయన అన్నారు. వాహనదారులకు కూడా మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, గొర్లె ఉమామహేశ్వరరావు, గొర్లె అచ్చిం నాయుడు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, పల్ల కృష్ణ, బైలపూడి దేముడుబాబు, సబ్బవరపు సత్యన్నారాయణ(బుజ్జి), సబ్బవరపు నాగభూషణం, బంతికోల పద్మావతి, టి.శేఖర్, ఎల్.కేశవరావు, పరవాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల పరిశీలన

కొయ్యూరు : సర్వ శిక్ష అభియాన్ సిఎంఒ కె.జయ ప్రసాద్ శనివారం మండలంలో రత్నంపేట, రావణాపల్లి, మంప ఏపిఆర్ స్కూల్‌తో పాటు కేజిబివి పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు పరిశీలించారు.

జెసి, డిఈఒ, ఏపిసి ఆదేశాల మేరకు రావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బోడంనాయుడు, సిఆర్పీ పరమేష్, కేజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం

యానాం : నియోజకవర్గంలో ఇటీవల ఇద్దరు పిల్లలతో సహా ముమ్మిడి శ్రీనివాస్ గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే ఈ కుటుంబానికి స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో యానాం ప్రాంతానికి చెంది అమలాపురం యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్న ఎదళ్ల అప్పారావు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం లో పని చేస్తున్న జర్నలిస్టులకు లక్ష రూపాయల ఉచిత బీమా పథకాన్ని తన సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ చేస్తానన్నారు. ముఖ తెలుగు పేపర్ జర్నలిస్టుగా పని చేస్తున్న శ్రీనివాస్ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకోవడంతో శ్రీనివాస్ తల్లి ఈ ఆర్థిక సాయం అందజేస్తూనట్లు తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి జూలై 23 చివరి తేదీ

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో .. 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

దేవరాపల్లి : సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు వాడ్రేవు చిన వీరభద్రుడు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న 352 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు (కేజీబీవీలు)లో 2020-21 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జూలై 10 నుంచి జూలై 23 వరకు ఆన్ లైనులో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

పేద, అనాథ, బడి బయటి పిల్లలు, డ్రాపౌట్ (మధ్యలో బడి మానేసినవారు) బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తులు https://apkgbv.apcfss.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థినులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించబడుతుందని తెలిపారు. సంబంధిత పాఠశాల నోటీసు బోర్డులో, సమగ్ర శిక్షా వెబ్ సైట్ (https://ssa.ap.gov.in/SSA) లోనూ చూసు కోవచ్చన్నారు. ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే 9494383617, 9441270099 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రమాదవశాత్తు ఆవు మృతి

ఎస్.రాయవరం : విశాఖ జిల్లా రాయవరం మండలం ధర్మవరం - అగ్రహారం గ్రామంలో శుక్రవారం వరహానది లో ప్రమాదవశాత్తు పడి ఆవు మృతి చెందింది. వివరాల్లోకి వెళితే ధర్మవరం మరియు ఏటికొప్పాక కు వరహానది పక్కనుండి గూర్జ్ రహదారి ఉన్నది. అక్కడ గూర్జ్ కి అనుకుని చాలా మంది రైతులకు భూములు ఉన్నాయి. అక్కడ గ్రామానికి చెందిన స్థానిక వైసీపీ నాయకుడు, ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ వెదుళ్ల బద్రి కి చెందిన ఆవు మేతకు వెళ్లి నీటిలో పడిపోయి చనిపోవడం జరిగింది. ఈ విషయమై ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వరహానది గట్టు గురించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక నోరులేని మూగ జీవాలే కాక , మనుషులు కూడా కాలు జారి పడిపోయిన సంఘటనలు అనేకం జరిగాయి. అక్కడ గట్టు లేక కోతకు గురయ్యే భూములు కూడా ఏటిలో కలిసిపోతున్నాయి అని అక్కడ ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాలని కోరుతూధర్మవరం-అగ్రహారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ సయ్యాదుల అచ్యుత్ కోరారు.

440 కేజీల గంజాయి పట్టివేత

పట్టుబడిన గంజాయి

గొలుగొండ : కేడిపేట అల్లూరి పార్కు వద్ద అక్రమంగా తరలిస్తున్న 440 కేజీల గంజాయిని పట్టుకున్నామని కేడిపేట ఎస్సై భీమరాజు తెలిపారు. కొయ్యూరు సిఐ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఏపి 05టిఎఫ్ 2220 నెంబరు గల బొలేరో వాహనంలో ఈ గంజాయి పట్టుబడిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన కూము బాలు(24) అరెస్టు చేయగా కూము శివ అనే నిందితుడు పరారయ్యాడని తెలిపారు. పట్టుబడ్డ నిందితుడి వద్ద ఒక సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకున్నామన్నారు.

ఈ దాడుల్లో ఏఎస్సై మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖలో కరోనా వైరస్ దారుణంగా విజృంభిస్తోంది

కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కందుల నాగరాజు

విశాఖపట్నం : విశాఖనగరంలో కరోనా వైరస్ దారుణంగా విజృంభిస్తోందని కేఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కందుల నాగరాజు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ఈ రోజు వార్డ్ లో పర్యటించిన నాగరాజు ప్రజల ఆరోగ్య క్షేమాలు విచారించారు.నాగరాజు మాట్లాడుతూ స్థానిక అధికారులు మొత్తం కోవిడ్ నియంత్రణకు ఎంత పోరాటం చేస్తున్నా కరోనా మహమ్మారి అదుపు లోనికి రావటం లేదని, ప్రజలందరూ ప్రభుత్వనికి ప్రజలకు సహకరించాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అల్లిపురం ప్రాంతవాసులకు చేతులెత్తి మొక్కుతున్నానని వృద్ధులు,పిల్లలు బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ అధికారులు, స్థానిక వాలంటీర్ల ను సమన్వయపరుచుకుని పరిసరాలు శుభ్రం చేయించి, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ ద్రావణంతో పిచికారీ చేయించారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని,మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలని నాగరాజు కోరారు. ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి, కనీసం మూడడుగుల దూరంపాటించాలని, గోరువెచ్చని నీటిని తరచుగా త్రాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే శానిటైజర్ వాడాలని,లేదా సబ్బుతో తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని కోరారు. కోవిడ్ పై పోరాటంలో అలుపెరగకుండా పోరాడుతున్న వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి, శానిటరీ సిబ్బందికి, పోలీసు లకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

పుదుచ్చేరి వ్యాప్తంగా కొత్తగా 64 పాజిటివ్ కేసులు

- ఆరోగ్య మంత్రి మల్లాడి

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా కొత్తగా 64 మంది కరోనా వైరస్ బారిన పడ్డారని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం ఉదయం తెలిపారు. పుదుచ్చేరిలో ఆయన కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత 24 గంటలకు సంబంధించి హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. పుదుచ్చేరిలో 48 , యానాం 5, కరైకల్ 10, మాహై 1 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, మొత్తం 857 మంది నీ పరీక్షించగా 64 మందికి పాజిటివ్ గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. 51 మంది వైరస్ బారి నుండి కోలుకుని అయా ఆసుపత్రుల నుండి డిశ్చార్జ్ అయ్యారని , ఒకరు మృతిచెందడంతో మృతుల సంఖ్య మొత్తం 18కి చేరిందన్నారు. అనంతరం పుదుచ్చేరిలో అనుమానితుల కు జరుగుతున్న కరోనా పరీక్షలను పర్యవేక్షించారు. కరోనా నియంత్రణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై ఆరోగ్యశాఖ అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డైరెక్టర్ మోహన్ కుమార్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పంట యాప్ పై శిక్షణా కార్యక్రమం



కొయ్యూరు : శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఈ పంట యాప్ పై వీఆర్వోలు, సర్వేయర్లు, విఎఎ, విహెచ్ఎలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎ.కృష్ణవేణి మాట్లాడుతూ రెవెన్యూ, వ్యవసాయశాఖ సమన్వయంతో ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.

గ్రామాల వారీగా వీఆర్వో, సర్వేయర్లు, విఎఎ ప్రతీ సర్వే నెంబరులో గల పంటను రైతు వివరాలు నమోదు చేసి ఈ కర్షక్ యాప్‌లో డేటా అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, భూమి వివరాలతో ఈ పంట యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పంట రుణాలు, వ్యవసాయ ఉత్పత్తుల గుణాంకాలు, వ్యవసాయ ఉత్పాదకాలను అమర్చుకొనుటకు, పంట నష్టం, పంటల బీమా, పెట్టుబడి రాయితీ తదితర కార్యక్రమాలకు ఈ పంటలో నమోదు చేసిన డేటాను ఆధారంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీధర్, వీఆర్వోలు, సర్వేయర్లు, విఎఎలు, విహెచ్ఎలు, ఎంపిఇఒలు పాల్గొన్నారు.

సత్యదేవ డిగ్రీ కళాశాల ఎన్.యస్.యస్ వారిచే
కోవిడ్-19పై అవగాహన మాస్కులు, శానిటైజర్ పంపిణీ

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఎన్.యస్.యస్ వాలంటీర్స్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో ముఖ్యంగా మాస్కులు ధరించడం,వ్యక్తికి వ్యక్తికి మధ్య బౌతిక దూరం పాటించడం, శానిటైజర్స్ లేదా సబ్బులతో శుభ్రం పాటిస్తూ తమకు తామే మహమ్మారి కరోనా వైరస్ భారి నుండి తప్పించు కోవాలని వినయపూర్వకంగా డిగ్రీ కళాశాలలో చదువుచున్న మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా మాస్కులు,శానిటైజర్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు అధ్యక్షతన,ఆలోచన మేరకు జరుగుతుంది.ఈ కార్యక్రమం 03-07-2020 నుండి10-07-2020 వరకు సుమారు 20 గ్రామాలలోని విద్యార్థిని, విద్యార్థులను భాగస్వాములను చేసి కరోనా వైరస్ పై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎన్.యస్.యస్ కో-ఆర్డినేటర్ శ్రీమతి కేజియారాణి ప్రత్యేక సేవలకై అనుమతి ఇచ్చినందుకు ఎన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నిరుపేద కుటుంబాలకు...
బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ

విశాఖపట్నం : 114 రోజులుగా నిర్విరామంగా అలుపెరగకుండా సేవా కార్యక్రమాలు జీవనోపాధి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసింది. కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి లేక నిరుపేద కుటుంబాల పరిస్థితి దయ నీయంగా మారిందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు, కూర గాయలు పంపిణీ చేసింది. కరోనా మహమ్మారి కారణంగా... జీవనో పాధి లేక నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఆశ యంతో 114 రోజులుగా.. నిర్వి రామంగా.. అలు పెరగకుండా.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఆయన వెల్లడించారు. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేద కుటుంబానికి బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు, కూర గాయలు, పండ్లు, శానిటైజర్లు, మాస్కులు సబ్బులు పంపిణీ చేశామని తెలియజేశారు.

ఈ కర్షక్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మధుసూధనరావు

గొలుగొండ : శనివారం మండలంలో గల వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసి స్టెంట్స్, సెరికల్చర్ అసి స్టెంట్లు, షిషర్ అసిస్టెంట్లకు ఈ పంట నమోదుకు, జాయింట్ అజమాయిషి కింద రెవెన్యూ, వ్యవసాయ అను బంధ శాఖల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సంద ర్భంగా వ్యవసాయాధికారి మధుసూధనరావు మాట్లా డుతూ ఈ నెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుండి ఒంటి గంట వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు బృందంగా వెళ్లి ఈ పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ తమ యొక్క వేసిన పంటను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు వలన వ్యవసాయ ప్రణాళిక అవసరమైన ఉత్పాదకాలను సమర్పించుకొనుటకు బ్యాంక్‌లు ద్వారా రుణాలు మంజూరు చేసుకొనుటకు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణకు పంట నష్టం సంబంధించి పెట్టుబడి రాయితీ, పంటల బీమా పథకం మొదలైన కార్యక్రమాలు ఈ కర్షక్ పంట నమోదుకు ప్రధానంగా ఉపయోగపడుతుందన్నారు. పంట నమోదుకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, కౌలు రైతు అయినచో సిసిఆర్‌సి, మొబైల్ నెంబరు వివరాలు ఉండాలన్నారు.

ఫోటో జర్నలిస్టు భాస్కరావుకు జీవిత సాఫల్య పురస్కారం
సీనియర్ ఫోటో జర్నలిస్టు కె.భాస్కరావును ఘనంగా సత్కరించిన విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం : నగరానికి చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్టు కె భాస్కర రావును జీవిత సాఫల్య పురస్కారం వరించింది. కొద్ది రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవ వేడుకలు (2019) సందర్భంగా భాస్కరావుకు ప్రము ఖులు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజ నాత్మక సంస్కృతి సమితి ఆంధ్రప్రదేశ్ ఫోటో గ్రఫీ అకాడమీ సౌజన్యంతో ఫోటో జర్నలిజం రంగంలో విశేషంగా కృషి చేసిన ముగ్గురికి ఈ పుర స్కారాలు ప్రధానం చేయగా ఆందులో భాస్కరా వున్నారు. 1982 నుంచి భాస్కరావు ఫోటో జర్నలిజంలో విశేష స్థాయిలో కృషి చేసి సమాజాభివృద్ధిలో తన వంతు తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా భాస్కరావును శనివారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుగా భాస్కరావును విశేష సేవలందించారని అటువంటి వారి సేవలను భవిష్యత్ తరాలు అదర్శనీయంగా తీసుకోవాలని శ్రీనుబాబు పిలుపినిచ్చారు.

పెన్షన్ రూ.250 పెంపు పై హర్షం

దేవరాపల్లి : వైయస్సార్ పెన్షన్ కానుక పెన్షన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆగస్టు ఒకటో తేదీ నుంచి పెన్షన్ 250 రూపాయలు పెన్షన్ మొత్తాన్ని పెంచి 2,500 రూపాయలు అందజేస్తామని తెలియజేశారని, దీనివల్ల రాష్ట్రంలో లక్షలాది మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వడ్డాది ఉదయ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఉదయ కుమార్ ఆ ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా బ్రాహ్మణ మహిళలకు కూడా సంవత్సరానికి 15 వేల రూపాయలు అందించే విధంగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని ఉదయ కుమార్ విజ్ఞప్తి చేశారు.

కనీస వేతనాలు అమలు చేయాలి
రుచి సోయా కంపెనీ కార్మికుల ఆందోళన

కాకినాడ : కాకినాడ డైరీ ఫారం సెంటర్‌లో గల రుచి సోయా ఇండస్ట్రీస్ కంపెనీ లో కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సం॥లుగా వేతనం పెంచకుండా, 4 సం॥లుగా బోనస్ ఇవ్వకుండా యాజమాన్యం, కాంట్రాక్టర్‌లు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారన్నారు.350 మంది కార్మికులకు పి.ఎఫ్.ఈ.ఎస్.ఐ అమలు చేయడం లేదంటే కార్మికుల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.అలాగే కంపెనీలో రక్షణ సౌకర్యాలు, కనీసం క్యాంటీన్ సౌకర్యం కూడా లేదన్నారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ వేతనం ప్రకారం అన్ స్కిల్డ్ వర్కర్‌కి రోజుకి రూ.414 ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం రూ.311మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు.వాస్తవానికి ఇది 10 సం॥ల రేటు ప్రభుత్వం రూ.414లను సవరించి పెంచాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. పైగా కార్మికులు చేసే పని సెమీ స్కిల్డ్ పని, ఆ ప్రకారం చూస్తే రోజుకి రూ.430ల వరకు ఇవ్వాలి, పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. ఖచ్చితంగా చెల్లించాలన్నారు. గురువారం కార్మికులు తమంతట తామే పనులు నిలిపి వేసి ఆందోళన చేస్తే సిఐటియు అండగా నిలిచిందన్నారు. లాక్ డౌన్ కాలంలో కూడా కంపెనీ ఆగలేదని, కార్మికులు విరామం లేకుండా పనిచేసి యజమానులకు లాభాలు చేకూరిస్తే, కనీస వేతనం కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకుని రుచి సోయా కంపెనీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని,లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ, నగర అధ్యక్షుడు పలివెల వీర బాబు, కృపానందం తోపాటు కార్మిక నాయకులు సి.హెచ్.శివ శంకర్, సి.హెచ్. బాపిరాజు, వి. సుబ్బారావు, ఈ. వీరబాబు, టి. విష్ణు, కె. మురళి, ఎం.నూకరాజు, ఎం.రవికుమార్, లక్ష్మీ, పైడమ్మ, సత్యవతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
: కమిషనర్ స్వప్నిల్ దినకర్

కాకినాడ : కంటైన్మెంట్ , బఫర్ జోన్లలో యువత నిర్లక్ష్యంగా తిరగడం చూసి ఆగ్రహించారు ,కోవిడ్ నియమావళి అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. వనివారం 27,28,30 వార్డులలో కమీషనర్ పర్యటివంచారు. ఈసందర్భంగా కరోనా అదుపులో తేవడం కష్టమని అవగాహన కల్పిస్తూ యువతను హెచ్చరించి వారిచే గుంజీలు తీయించారు,అదే విధముగా రెడ్ జోన్ నుండి బయటకు వచ్చిన పలు వాహనాలను పోలీస్ వారి సహాయంతో సీజ్ చేశారు.కరోనా విధులు నిర్వహిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది,రెవెన్యూ ,పోలీసుశాఖల సంయుక్తంగా ప్రజలు కరోనా నుండి రక్షణ పొందుటకు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు పాటిస్తున్నారా అని తనిఖీ చేసారు. ప్రజలు సహకరించి కుంటే కరోనా వ్యాప్తి మరింత ఉధృతం చెందే అవకాశం ఉందని అవగాహన కల్పిస్తున్న సిబ్బందికి సహకరించాలని తద్వారా తమ కుటుంబాలు సురక్షితంగా ఉండవచ్చు అని తెలిపారు. కరోనా అరికట్టుటకు బ్లీచింగ్, హైపోక్లోరిటర్ చల్లాలని, గుమి గూడ కుండా మార్కెట్లు, మాల్స్ , వారంతములో నాన్ వెజ్ మార్కెట్ల , షాపులు, తక్కిన రోజులలో తినుబండారాలును పార్సెల్ మాత్రమే పరిమితం చేసి అన్ని విధాలుగా చర్యలు చేపట్టిన ప్రజలు విధిగా మాస్కు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ శానిటైజర్ ,సబ్బు నీటితో తరుచు శుభ్రం చేసుకోడం వల్లనే ఈవ్యాధి అదుపులో ఉంటుంది అని స్పష్టం చేసారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండవలను అని వృద్దులు , చిన్నారులు ముఖ్యంగా కంటైన్మెంట్ ,బఫర్ జోన్లలో వారు ప్రాణాపాయ స్థితిలో తప్ప బయటకు రావద్దు అని కోరారు.అదే విధముగా బయపడవద్దని సమీప ఆరోగ్య కేంద్రం, వాలంటీర్, సచివాలయ ఏ.ఎన్.ఎం,కోవిడ్ డ్యూటీ డాక్టర్లు, కార్పొరేషన్ సిబ్బంది అండగా ఉంటారని తెలిపారు.

ప్రైవేట్ విద్యా సంస్థలను సిబ్బందిని ప్రభుత్వం ఆదుకోవాలి
ప్రయివేటు విద్యా సంస్థల సంఘం

కాకినాడ : కోవిడ్-19 పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రయివేటు పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని... ప్రభుత్వం ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ప్రయివేటు విద్యా సంస్థల సంఘం కోరింది.కాకినాడ ఎంఎస్ఎన్.ఇంగ్లీ మీడియం పాఠశాలలో జరిగిన పాత్రికేయుల శనివారం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముతుకుమిల్లి శ్రీవిజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థలు గత మార్చి 2020 నుండి లాక్ డౌన్‌కారణంగా మూసి వేయడం జరిగింది, భవిష్యత్తులో ఎప్పుడు పాఠశాలను తెరుస్తారు తెలియని పరిస్థితిలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలు అంటే వ్యాపార సంస్థలుగా చిత్రీకరించడం చాలా బాధాకరం. ఇటీవల కొన్ని టీవీ ఛానల్లు, పత్రికలు లో వచ్చిన కథనాలు చూసి ప్రైవేట్ యాజమాన్యాల బాధను మరింత రెట్టింపు చేసే విధంగా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలు అంటే వ్యాపార సంస్థల కాదన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలో జరిగిన సంఘటలను రాష్ట్రంలో ఉన్న 16 వేల పాఠశాలలను అదే కోణంలో చూడడం సరికాదని... ఏ పాఠశాలలో అయితే తప్పు జరిగిందో లేదా ఏ యాజమాన్యం అయితే దానికి బాధ్యులో వారిని ప్రశ్నించడానికి గానిచట్టపరంగా శిక్షించడానికి ప్రభుత్వానికి పూర్తి హక్కులున్నాయని... రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలను ఒకేలా చూసి ఒకరు చేసిన తప్పు వల్ల అందరూ శిక్షింపపడడం అనేది మన రాజ్యాంగ వ్యవస్థకి విరుద్ధమన్నారు. లాక్ డౌన్ సమయంలో ప్రైవేట్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సహృదయంతో ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేయాలి అనేది తమ ప్రైవేట్ విద్యాసంస్థలకు లాక్ డౌన్ సందర్భంగా రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కానీ రాయితీలు గాని ఇవ్వడం జరగలేదు. కానీ యాజమాన్యాలు చెల్లించవలసిన బిల్డింగ్ అద్దెలు,బ్యాంకు రుణాలు, కరెంటు బిల్లులు, ప్రభుత్వ పనులు ఖచ్చితంగా చెల్లించవలెను. మరో పక్క సిబ్బంది జీతాలు ఇలా ఆర్థికపరంగా యాజమాన్యాలపై పెనుభారం పడిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు గాని సిబ్బంది ఎటువంటి సహాయం చేయలేదన్నారు.. కానీ యాజమాన్యాలు చెల్లించవలసిన బిల్డింగ్ అద్దెలు,బ్యాంకు రుణాలు, కరెంటు బిల్లులు, ప్రభుత్వ పనులు ఖచ్చితంగా చెల్లించాల్సివచ్చిందన్నారు. మరో పక్క సిబ్బంది జీతాలు ఇలా ఆర్థికపరంగా యాజమాన్యాలపై పెనుభారం ఉందన్నారు.2019-20 ఫీజు బకాయిలు వసూలు చెయ్యకూడదు అని ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు లేవు, కానీ జిల్లా స్థాయిలో మండల స్థాయిలోఅధికారులు ప్రైవేట్ యాజమాన్యాలు ఎటువంటి ఫీజులు వసూలు చేయరాదని అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారన్నారు. మరోపక్క రాష్ట్ర ఫీజు రెగ్యులేటరీ మానిటరింగ్‌కమిషన్ వారు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని వారిని ఉద్యోగాల్లో నుంచి తొలగించ కూడదు అని రాష్ట్ర విద్యా శాఖకు సూచించడం, అలాచేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోమని సిఫార్సు చేయడం జరిగిందన్నారు.దీనిపై ప్రైవేట్ యాజమాన్యాలు తీవ్ర మనస్తాపానికి గురయ్యాయన్నారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల పేరిట విద్యా సంస్థల యాజమాన్యాలను ఆయా పాఠశాల పూర్తి వివరాలనుఆన్లైన్లో అప్లోడ్ చేయమని, దాని ద్వారా ప్రతి పాఠశాల ఫీజులను వారే నిర్ణయిస్తారని అలా చేయని వారి పాఠశాలలో గుర్తింపు రద్దుచేయబడతాయని అనడం ప్రైవేట్ పాఠశాలల మనుగడకే ప్రశ్నార్థకమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ తరగతులు నిర్వహించాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోకపోవడం పై తల్లిదండ్రులు,విద్యార్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటికి సుమారు 113 రోజుల నుండి విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు,ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల యొక్క మానసిక స్థితిని వారి యొక్కఎదుగుదలను రాష్ట్ర ప్రభుత్వం గమనించి కనీసం ఆన్లైన్ ద్వారా అయినా ఉపాధ్యాయులను విద్యార్థులను దగ్గరికి చేర్చవలసినటువంటి ఆవశ్యకతఎంతైనా ఉందన్నారు. లాక్ డౌన్ సడలింపు ఉన్నప్పటికీ విద్యార్థులు నేటికీ గృహనిర్భందంలోనే ఉన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందిచి తగు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో యర్రంశెట్టి సురేష్, టి.నారాయణ, పి.నరసింహమూర్తి, ఎమ్.సుజ్ఞాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

జవాన్ల గన్‌లను పరీక్షించిన ఏపీ డీజీపీ

తాడేపల్లి : గుంటూరు జిల్లా ఉండవల్లి లో ఉన్న ఎపిఎస్పీ 6వ బెటాలియన్ ఫైర్ రేంజి పరిశీలించిన ఏపీ డిజిపి గౌతమ్ సవాంగ్, వారితో పాటుగా గుంటూరు అర్బన్ రూరల్ ఎస్పీలు అమ్మిరెడ్డి, విశాల్ గున్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఐపీఎస్ అధికారులను ప్రశంసించారు.

దురుద్దేశంతోనే నకిలీ పీడీఎఫ్

: వైవీ సుబ్బారెడ్డి

అమరావతి: "నాలో.. నాతో..వైఎస్సార్" పుస్తకం పేరుతో పీడీఎఫ్ ఫైల్‌ను సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, వైఎస్ విజయమ్మ రాసిన పుస్తకానికి, దీనికి సంబంధం లేదని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఎమెస్కో పబ్లిషర్స్ అచ్చువేసిన పుస్తకమే అసలైన పుస్తకమని ఆయన స్పష్టం చేశారు. "సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న పీడీఎఫ్ ఫైల్‌లోని అంశాలు వేర్వేరుగా ఉన్నాయి. దురుద్దేశంతో ఈ పీడీఎఫ్‌ఫైల్‌ను సర్క్యులేట్‌చేస్తున్నారు. దీనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశామని, వైఎస్సార్ అభిమానులు కూడా ఈ అంశాన్ని గమనించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు.

బాబు తీరు రాజకీయాలకే మచ్చ

అమరావతి: 'తెనాలి ప్రభుత్వ డాక్టర్ మరణాన్ని చంద్రబాబు వాడుకుంటున్న తీరు రాజకీ యాలకే మచ్చ. ఆయన మెదడు కుళ్లిపోయిందనే విష యాన్ని ఆయనే బయట పెట్టుకున్నారు. విపత్తులను కూడా రాజకీయం చేసే పచ్చి స్వార్థపు మనిషి చంద్ర బాబు' అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైద్యుడి ప్రాణాలను కూడా నిలుపలేని స్థితిలో రాష్ట్రం ఉండటం శోచనీయమని టీడీపీ అధినేత చంద్రబాబు ట్విట్టర్ వేదికగా విమర్శించడాన్ని సజ్జల తిప్పికొట్టారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో రీ ట్వీట్ చేశారు. 'తెనాలి ఆస్పత్రిలో కొవిడ్ పేషెంట్లు ఎవరూ లేరు. డాక్టర్ ప్రేమ్‌కుమార్ కొవిడ్ పేషంట్లకు చికిత్స అందించలేదు. దురదృష్టవశాత్తు ఆయనకు కరోనా సోకింది. ఆయన్ను కాపాడేందుకు సహచర వైద్యులు శాయశక్తులా ప్రయత్నాలు చేశారు. కానీ, ఆయన సుగర్ పేషంట్ కావడంతో ప్రాణాలు కోల్పోయారు' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'కరోనాపై యుద్ధం చేస్తున్న వారికి రూ.50 లక్షల పరిహారం ఉన్న విషయం చంద్రబాబుకు తెలియదా? ఏదైనా జరిగితే కేంద్రం ఇచ్చేంత వరకు కూడా ఆగకుండా రాష్ట్రమే ఇస్తోంది. కోవిడ్ నివారణ చర్యల్లో రాష్ట్రం అగ్రగామిగా ఉండటాన్ని చూసి చంద్రబాబు ఓర్వలేక దిగజారిపోయారు' అని సజ్జల మరో ట్వీట్‌లో మండిపడ్డారు.

కరోనా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల వాల్‌పోస్టర్ ని

ఆవిష్కరించిన మంత్రి అవంతీ

భీమునిపట్నం : శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసుపల్లి జానకిరామ్ రూపొందించిన కరోనా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబందించిన వాల్ పోస్టర్ ను రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ కరోనా రాకుండా ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఖచ్చితంగా మాస్కు ధరించి సామాజిక దూరం పాటించి భీమిలి ని కరోనా రహిత పట్టణం గా ఉంచటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాసుపల్లి జానకిరామ్ ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబు, నాయకులు దౌలపల్లి కొండబాబు, యలమంచిలి సూర్య నారాయణ, ఆర్ ప్రభాకర్ నాయుడు, కోడిబోయిన రమణ అప్పికొండ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద ఉధృతి

విజయవాడ: ప్రకాశం బ్యారేజీకి కృష్ణమ్మ పోటెత్తుతోంది. పరవళ్లు తొక్కుతూ కేసరి, పట్టిసీమల నుంచి పది వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో బ్యారేజీలో నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకుంది.

తూర్పు, పశ్చిమ కాల్వలకు 7,500 క్యూసెక్కులు విడుదల చేయగా, బ్యారేజ్ నాలుగు గేట్లు ఎత్తివేసి 2,900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అర్ధరాత్రికి 15వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నీటి విడుదల సామర్థ్యాన్ని అధికారులు అంచలంచెలుగా పెంచనున్నారు. కృష్ణా పరివా హక ప్రాంతాల తహశీల్దార్లతో కలెక్టర్ ఇంతియాజ్ సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యారేజీకి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

రాష్ట్రంలోనే కాకుండా దేశంలో బ్యాడ్మింటన్ క్రీడలో సముచితమైన గుర్తింపు

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాకు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో బ్యాడ్మింటన్ క్రీడలో సముచితమైన గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ నూతన అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ యాదవ్ ఇలియాస్ వంశీకృష్ణ యాదవ్ అన్నారు అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగాఏకగ్రీవంగా ఎన్నికైన వై ఎస్ ఆర్ సి పి నగర అధ్యక్షుడైన వంశీకృష్ణ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడలో విశాఖపట్నం మెరికల్లాంటి క్రీడాకారులను అందించిందని అదే పంథా కొనసాగించేలా సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు అందరిసహకారంతో మరింతగా పేరు ప్రఖ్యాతులు తెస్తామ న్నారు. జిల్లా సంఘం నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడు 2011 అమలు చేస్తూ నూతన కార్యదర్శిగా పల్లా శ్రీనివాసరావు ని ఏకగ్రీవంగా సభ్యులంతా ఎన్నుకున్నారు వంశీకృష్ణ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని మేజర్టోర్నమెంట్లు నిర్వహణ క్రీడాకారులకు ప్రోత్సాహం తదితర అంశాలపై దృష్టి పెడతానని అంతేకాకుండా విశాఖపట్నంకు గతంలో ప్రభుత్వం మంజూరు చేసిఅనివార్య కారణాల వల్ల ఆగిపోయిన బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు ఇప్పటివరకు కార్యదర్శిగా వ్యవహరించినచుక్క శ్రీనివాసరావు పదవికి రాజినామా చేస్తూ పల్లా శ్రీనివాస్ పేరును కార్యదర్శిగా ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పోలీస్ అధికారి అయిన చుక్క శ్రీనివాసరావు తో పాటు మరికొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు నేషనల్ స్పోర్ట్స్ కోడ్ నిబంధనలకు అనుగుణంగా తమ రాజినామాలు సమర్పించారు అధ్యక్షత వహించిన సర్వసభ్య సమావేశంలో చర్చించారు

ఫ్యాబ్రిక్ హబ్‌గా ఏపీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఫ్యాబ్రిక్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న నూలును గార్మెంట్స్‌గా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చెప్పారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న స్పిన్నింగ్, జిన్నింగ్‌లో ఏడు శాతం ఇక్కడే తయారవు తుండగా, ఇందులో అత్యధిక భాగం ఎగుమతి అవుతోందని తెలి పారు. టెక్స్‌టైల్ రంగంపై ఇన్వెస్ట్ ఇండియా నిర్వహించిన వెబినార్‌లో మంత్రి పాల్గొన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. పోర్టులకు సమీపంలో టెక్స్‌టైల్ పార్కులను అభివృద్ధి చేయడమేగాక వస్త్రాల తయారీలో సాంకేతికతను పెంపునకు తోడ్పాటునందిస్తాం. -రాష్ట్రంలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి 50% వరకు రాయితీలిస్తాం.

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశ్రమలకు పూర్తి ప్రోత్సాహకాలిస్తున్నారు.

టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడికి అనేక అవకాశాలు

ఇన్వెస్ట్ ఇండియా నిర్వహించిన వెబినార్‌లో మంత్రి గౌతంరెడ్డి

ఇప్పటికే ఎంఎస్‌ఎంఈలకు ఆరేళ్ల బకాయిలను ఒకేసారి చెల్లించడంతో పాటు టెక్స్‌టైల్ రంగానికి ఏడేళ్ల కాలానికి సంబంధించి రూ.1,300 కోట్ల బకాయిలు చెల్లించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

వైఎస్సార్ చొరవతోనే ఏర్పాటు

- బ్రాండిక్స్ ఇండియా హెడ్ నైల్ రొసారో మాట్లాడుతూ శ్రీలంకలో అతిపెద్ద అప్పరెల్ ఎక్స్‌పోర్ట్ కంపెనీని వైఎస్సార్ చొరవతో విశాఖలో ఏర్పాటు చేసేందుకు 2006లో ఒప్పందం కుదుర్చుకుని, 2008లో ఉత్పత్తి ప్రారంభించడమేగాక ఏటా 25 శాతం వృద్ధిని నమోదు చేస్తున్నాం.

- ప్రస్తుతం ఈ సంస్థలో 17,000 మంది మహిళలు పనిచేస్తున్నారు.. ప్రభుత్వ సహకారంతో భవిష్యత్తులో ఇదే విధమైన వృద్ధిని కొనసాగిస్తాం.

- రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రమణ్యం వివరించారు.

- వెబినార్‌లో కేంద్ర చేనేత శాఖ మంత్రి స్మృతి ఇరానీతో పాటు కేంద్ర టెక్స్‌టైల్ శాఖ కార్యదర్శి రవికపూర్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం స్పెషల్ ఎకనామిక్ జోన్ లో ఉన్న ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ కంపెనీ వారు కోవిడ్-19 నేపథ్యంలో జిల్లా పోలీసులు చేస్తున్న సేవలకు ప్రతిస్పందించి తమ ఒంతు సహకారంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సుమారు 16 లక్షల రూపాయలు విలువచేసే ఫర్నిచర్ ను (5 ఛైర్స్ మరియు 1 టేబుల్ ప్రతి పిఎస్ కు) జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు పంపించే క్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు ఐ.పి.ఎస్., చేతుల మీదుగా ఫర్నిచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుహిన్ సిన్హా ఐపీఎస్ ఏఎస్పీ నర్సీపట్నం - వి.నారాయణరావు ఇన్స్పెక్టర్ యలమంచిలి సర్కిల్ - వి.అరుణ్ కిరణ్ ఎస్ఐ రాంబిల్లి పిఎస్ మరియు ఏషియన్ పెయింట్స్ కంపెనీ ప్రతినిధులు రాజీవ్ గుప్త ప్లాంట్ మేనేజర్, సంజీవ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా చికిత్సకు మరో ఔషధం అనుమతించిన డీసీజీఐ

దిల్లీ: కరోనా చికిత్సలో వినియోగించేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) మరో ఔషధానికి అనుమతులిచ్చింది. చర్మవ్యాధి అయిన సొరియాసిస్‌ను నయం చేయడానికి ఉపయోగించే 'ఇటోలీజుమ్యాజ్' ఇంజెక్షన్‌ను 'పరిమితం చేసిన అత్యవసర వినియోగం' కింద వాడేందుకు అంగీకరించింది. మోతాదు నుంచి తీవ్ర స్థాయి లక్షణాలతో బాధపడుతున్న కొవిడ్ రోగులకు దీన్ని ఇవ్వొచ్చని తెలిపింది.

కరోనా చికిత్సలో ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకొని ఇటోలీజుమ్యాజ్‌కు డీసీజీఐ డాక్టర్ వి.జి.సోమానీ అనుమతి లిచ్చినట్లు అధికారులు తెలిపారు. భారత్‌కు చెందిన బయోకాన్ సంస్థ దీన్ని తయారు చేస్తోంది. కొవిడ్‌పై పోరాడే యాంటీబాడీల ఉత్పత్తిలో కీలకంగా పనిచేసే సైటోకిన్ల విడుదలలో ఇది సమర్థంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. రోగులపై చేసిన ప్రయోగాల్లో సంతృప్తికర ఫలితాలు వచ్చిన తర్వాతే దీనికి అనుమతులిచ్చినట్లు డీసీజీఐ అధికారులు తెలిపారు. ఎయిమ్స్‌కు చెందిన పలువురు వైద్య నిపుణులు ఈ ప్రయోగాల్ని పర్యవేక్షించినట్లు వెల్లడించారు. అనేక సంవత్సరాలుగా దీన్ని సోరియాసిస్ చికిత్సలో వినియోగిస్తున్నట్లు తెలిపారు. అయితే, దీన్ని తీసుకోవడానికి బాధితులు రాతపూర్వకంగా అంగీకారం తెలపాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కరోనా సోకిన వారిలో 'ఇటోలీజుమ్యాబ్' ప్రభావవంతంగా పనిచేస్తోందని ముంబయిలోని నాయిర్ ఆస్పత్రి మే నెలలోనే ప్రకటించింది. ఇద్దరు రోగులకు దీన్ని అందించగా వెంటిలేటర్ దశ నుంచి సాధారణ స్థితికి చేరుకున్నట్లు వెల్లడించింది. బృహత్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ)లోని ఆస్పత్రుల్లో ప్రయోగ పూర్వకంగా వాడేందుకు 'ఇటోలిజుమ్యాబ్'ను ఉచితంగా ఇస్తామని ఆ సంస్థ బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా అప్పట్లో ప్రకటించారు.

ముందు రోగుల కాలేయం, కిడ్నీల పనితీరును పరీక్షించిన తర్వాతే ఈ మందు ఇస్తారు. కొందరు రోగులకు ఒకడోసు సరిపోతుండగా.. మరికొందరికి మూడు డోసుల దాకా ఇవ్వాల్సి వస్తోందని అప్పట్లో నాయిర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

ఇప్పటికే కరోనా చికిత్సలో రెమిడెసివిర్, ఫవిపిరవిర్ వంటి ఔషధాలు ప్రభావవంతంగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. వీటిని పలు కంపెనీలు ఇప్పటికే మార్కెట్లోకి తీసుకొచ్చాయి. అలాగే కరోనా సోకకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్యుల పర్యవేక్షణలో హైడ్రాక్సీ క్లోరోక్విన్‌ను సైతం వాడొచ్చని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) ప్రకటించిన విషయం తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com